16 పేజీలు అణా: సం॥ చందా రు 4: R. No. M. 3152.

జమీన్ రైతు

ఈ వారంలో—

1. ప్రపంచవిద్యార్థి ఉద్యమం
2. ప్రపంచ [illegible]
3. ముఖ్యవార్తలు.
4. కథ: [illegible]
5. వైస్రాయి ఎవరు?
6. సినిమా పేజీ.
[illegible]. విద్యార్థి మహాసభ.

—సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 11 | శుక్రవారము : నెల్లూరు : 23—8—40. | సంచిక 34

అంతర్జాతీయ రంగం:

బల్గేరియా కోర్కె నెరవేరింది — ఇంగ్లండుపైన జర్మను విమానదాడి — జర్మనీపై ఆంగ్లవైమానికదాడి — సోమాలిలాండురంగం — జపానుకు ఇంగ్లీషు పెట్రోలుసప్లయి? — చుంకింగుపై విమానదాడి — ఇండోచైనాగొడవ — కెనడా అమెరికాల జాయింటు రక్షణ — న్యూఫౌండ్లాండు, వెస్టిండీసు దీవుల్లో నావికాశ్రయాలు — విల్కీ, ఇక్సు వాద ప్రతివాదాలు — లియాను ట్రాట్స్కీగారి దుర్మరణము —

ఈ వారంలో ప్రాముఖ్యమైన సంఘటనలు కొన్ని అంతర్జాతీయ రాజకీయరంగంలో జరిగినవి. యుద్ధ వ్యవహారం తీవ్ర గమనంతో సాగిపోతున్నది.

బల్గేరియాకోర్కె నెరవేరింది:

బల్గేరియా కోరినటువంటి డోబ్రూజా ప్రాంతాన్ని రుమేనియా ఇచ్చివేసింది. ఇంక 15 రోజుల్లోగా బల్గేరియాలో వుండే రుమేనియన్లందరిని రుమేనియాకు పంపివేసే ఏర్పాట్లు పూర్తి అవుతవి. బల్గేరియా రొట్టెవిరిగి నేతిలో పడింది. అసలు మొదట హంగరీకి గలభా ప్రారంభించింది. ట్రాన్సిల్వేనియా ఇంకా హంగరీకి చెందనేలేదు. కాని బల్గేరియా డోబ్రూజాప్రాంతాన్ని పొందినది. బహుశా రెండుమూడు రోజుల్లోగా హంగరీ కోర్కెకూడ నెరవేరిందని వింటామేమో! లేక రష్యా బాల్కనురంగంలో శ్రద్ధపుచ్చుకున్నందువల్ల ఇట్లా ఏమైనా జరిగిందా! బల్గేరియా రష్యావల్ల ప్రోత్సహించబడినదా! రుమేనియా బల్గేరియాతో సామరస్యం కుదుర్చుకొని, హంగరీ నెదిరించమని, అంతగా హిట్లర్ ఆగ్రహిస్తే, మేమున్నామంత భయంలేదని రష్యా లోలోపలి సలహా రుమేనియా కిచ్చినదా! అంతదూరం జరిగియుండకపోవచ్చు. కాని రష్యాసద్దుకుని కనిపెట్టి, హంగరీ నెదిరించవలెనని రుమేనియా సంకల్పించి యుండవచ్చు. ఇంతలో బల్గేరియాను సంతృప్తిపరిస్తే బాగుంటుందని తలంచి యుండవచ్చు. ఇంతాచేసినా, పరిస్థితులు మరీ విషమించి స్వాధీనం తప్పిపోతే, ట్రాన్సిల్వేనియాను కూడ హంగరీకిచ్చి, విధి బలీయమని తలఒగ్గి రుమేనియా పూరుకుండవలసి వుంటుందా?

ఇంగ్లండుపైన జర్మన్ విమానదాడి:

ప్రతిరోజూ నాజీలు లండనుమీద, చుట్టుప్రక్కల విమానదాడిని జరుపుతున్నారు. 500, 600 విమానాలు పాల్గొన్న దాడులున్నవి. కాని ఆంగ్లవైమానిక దళంవారు వాటిని ఇంతవరకూ జయప్రదంగా ఎదుర్కొంటున్నారు.

జర్మను నావికాశ్రయములపై ఆంగ్ల వైమానికదాడి

ఆంగ్ల విమానములు జర్మనీలోకివెళ్లి మిలిటరీ రీత్యా ముఖ్యమైన కొన్ని జర్మను కర్మాగార కేంద్రాలను ధ్వంసంచేసినవి.

సోమాలిలాండు యుద్ధం:

ఆఫ్రికా రంగంలో మొదట బ్రిటిషుసైనిక శక్తులు గెల్పొందుచూ, ఇటలీశక్తులను అరికట్టకల్గినవి. ఇటాలియనులు ఇక ముందడుగు వేయలేరనే వార్తలువిన్నాం. కాని, పరిస్థితులుమళ్లీ తారుమారైనవి. అయినప్పటికీ ప్లాను ప్రకారం, ఎటువంటి ఇబ్బంది లేకుండా డంకర్కులో వలెనే సోమాలీలాండులోనుండి బ్రిటిషుసైన్యాలు ఉపసంహరించుకోన బడినవి. ఈవినక్కుపదల డంలో మెలకువతో ఆయుధపరికరాలు యావత్తు భద్రంగా తీసుకుని రాబడినవి.

జపానుకు ఇంగ్లీషు పెట్రోలు సప్లయి?

కామన్సుసభలో మాండరు, నోయలు బేకరుగార్లు పెట్రోలు సప్లయి గురించికొన్ని ప్రశ్నలు వేశారు. చైనాకు సప్లయిలు ఆపివేస్తూ, రోడ్డు మూతవేశారుగదా, జపానుకు బ్రిటిషు ప్రభుత్వపు స్వాధీనంలోవుండే ఆంగ్లో ఈరానియను కంపెనీ పెట్రోలు సప్లయిచేస్తున్నదా? చేస్తే అది అన్యాయంకాదా? ఇందువల్ల నిజంగా బాధింపేవాడిని ప్రోత్సహించినట్లు గావడంలేదా? ప్రభుత్వం ఇంతటనైనా చర్యతీసుకుంటారా? అని వారడిగినారు. ఈకేసు వ్యాపార విషయంలో ప్రభుత్వం ఎంతమాత్రం తోడ్పాటు కలిగించుకోలేదని సమాధానం చెపుతూ, సభ్యులు నివేదించిన విషయములు ప్రభుత్వం గమనింపగలదని బట్లరుగారన్నారు.

చుంకింగుపై విమానదాడి:

జపాను విమానాలు చైనా జాతీయప్రభుత్వానికి ప్రస్తుతం కేంద్రంగా వుండే చుంకింగు నగరంమీద ఘోరమైన విమానదాడిని సల్పుతున్నవి.

ఇండోచైనా గొడవ:

ఇండోచైనా వద్దను చైనాసైన్యాలు వస్తున్నవనీ, త్వరలోనే అక్కడ జపాను చైనాలకు గొప్పయుద్ధం జరుగబోతుందని అంటున్నారు.

కెనడా, అమెరికాల సంయుక్త సంరక్షణ:

ప్రెసిడెంటు రూజువెల్టుగారు, కెనడా ప్రధాని మెకెన్జీకింగుగారు కెనడా అమెరికాల జాయింటు రక్షణ వ్యూహం విషయమై సంప్రదించుకున్నారు.

కెనడాలో అమెరికా షాహుకార్లు పెట్టుబడివుండే కర్మాగారాలు, పరిశ్రమలవున్నాయి. అందువల్ల కెనడా యుద్ధంలో దిగకుండా వుండాలని అమెరికా షాహుకార్లు చాలాదూరం ప్రయత్నించినారు. కాని సల్లగాలేదు. కనుక యిప్పుడు సంరక్షణకు తగుమైన బందోబస్తుకేసుకుంటే శ్రేయస్కరమని ఆలోచన.

న్యూఫౌండ్లాండు, వెస్టిండీసు దీవుల్లో నావికాశ్రయాలు:

ఈ రెండు బ్రిటిషుదీవులు. వీటిల్లో 99 ఏండ్లు అమెరికా ప్రభుత్వానికి నావికాశ్రయ నిర్మాణం చేసుకోమని ఈప్రదేశాన్ని కవులు కిచ్చినారు. వాటిపరిపాలన బ్రిటీషు ప్రభుత్వము నిర్వహించవలసిందే.

విల్కీ - ఇక్సువాద ప్రతివాదాలు:

యుద్ధపరిస్థితి విషమించి ఇంగ్లండుకు ప్రమాదం జాస్తి అవుతున్నది. అట్లాంటికులో హిట్లరుప్రవేశిస్తాడనే భయంజాస్తి అయినకొలదీ, అమెరికా రాజకీయాల్లో, రిపబ్లిగను, డెమాక్రటికుపార్టీల అభిప్రాయాల్లో అంతరం లోపించిపోతున్నది.

వెండలు విల్కీగారికి సంపూర్ణ సహాయం విషయంలో రూజువెల్టుకేసే ప్రయత్నం ఇష్టమేనట. బ్రిటను సహాయార్థం కృషిచేయడం మంచిదేనట. కాని యుద్ధంలో త్వరపడి అమెరికాను దించేసేస్తాడేమో అని ఆయనగారి భయము. పెసిఫిక్కు - అట్లాంటికు సముద్రాల గట్టి[illegible] రూజువెల్టుకేసే ప్రయత్న మంతా ఆ[illegible] కిష్టమేనట.

దీనికి రూజువెల్టు తరఫున ఇక్సుగారు ప్రతి[illegible]త్తరమిస్తూ అన్నీ యిష్టమైతే, ఇష్టంగాని దేమిటంటావు, తొందరపడి రూజువెల్టుమాత్రం ఎందుకోసం త్వరపడి యుద్ధంలోకి దేశాన్ని దింపుతాడు? అని అన్నారు.

పర్కింగు కమిటీ తీర్మానం

వైస్రాయి ప్రకటనకు కాంగ్రెసు వర్కింగు కమిటీ తీర్మాన రూపంగా పత్రికకు ప్రత్యుత్తరమిచ్చింది. దాని సారాంశమిది.

ఇండియా ప్రభుత్వ కార్యనిర్వాహణంలో బ్రిటను దేశం యింకా పై అధికారి స్థానంలో వుండవలెనని అభిలషిస్తున్నది. అది సమ్మతింపదగిన కోర్కె గాదు.

మైనారిటీ సమస్యపట్ల బ్రిటను వైఖరివిభజించి పాలించే విధానాన్ని మరీ మరీ స్పష్టంగా సూచిస్తున్నది.

నిజానికి, యుద్ధసమయంలో భారతీయుల సహకారాన్ని పొందడానికి కూడా బ్రిటిషు ప్రభుత్వం అసలైన అధికారాన్ని ఎంతమాత్రము వదలుకోదలచుకొన్నట్లు లేదు.

ఇండియా శ్రేయస్సుకు వైస్రాయి ప్రకటనను సమ్మతి తెల్పడం క్షేమంకరంగాదు.

కనక బహిరంగ సభల ద్వారా, ఇతర, రాష్ట్రశాసనసభలందలి ప్రతినిధులద్వారా బ్రిటీషు ప్రభుత్వ వైఖరిని ఖండించవలెనని ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

****

లియాను ట్రాట్స్కీగారి దుర్మరణము:

ట్రాట్స్కీ విగత జీవుడైనాడు. టీపార్టీకి ఒక యూదుయువకుని ఆహ్వానిస్తే, ఆ పెద్ద మనిషి అతిథి ఒకసుత్తె తీసుకొని ట్రాట్స్కీ నెత్తిమీద గొట్టినాడట. బలమైన గాయం తగిలింది. ప్రాణంపోయింది. మెక్సికోలో జరిగింది విచారకరమైన సంఘటన. లెనినుతోకూడా రష్యా విప్లవంలో కృషిచేసినవాడు లియాను ట్రాట్స్కీ. తర్వాత స్టాలినుతో భేదాభిప్రాయాలువచ్చి, పోట్లాడి, దేశంనుండి వెడలగొట్టబడి, అనేక దేశాలు తిరిగి చివరకు మెక్సికోలో వచ్చికేరాడు.

ప్రపంచ విద్యార్థి వుద్యమం

డాక్టరు క్రిష్ణాగారి ఉపన్యాసం

నెల్లూరు వి. ఆర్. కాలేజి లిటరరీ సంఘపు యాజమాన్యాన కాలేజి ఈస్టుహాలునందు ఆగష్టు 21 వ తేదీ సాయంత్రం 5 గంటలకు విద్యార్థి సమావేశం జరిగింది. శ్రీ ఎ. గంగాధరరావుగారు సభాధ్యక్షత వహించినారు. డాక్టరు. కె. వి. క్రిష్ణాగారు విద్యార్థి వుద్యమాన్ని గురించి ఉపన్యసించినారు. దిగువను వారి ఉపన్యాస సారాంశాన్ని యిస్తున్నాము.

విద్యార్థి వుద్యమం సమాజానికి సంబంధించని ఒక ప్రత్యేక వుద్యమం కాదు. ఏ వుద్యమం యొక్క ఆవశ్యకత గల్గినప్పుడు, ఆ వుద్యమం సాంఘికంగా రాజకీయంగా ఉత్పన్నమవుతుందో, అట్లాగే ఆయా సామాజిక స్థితిలో నున్న విద్యార్థుల అవసరాలను నెరవేర్చేటందుకు విద్యార్థి వుద్యమం ఉత్పన్నమౌతుంది. సమాజంలో సహజంగా రాజకీయ వుద్యమానికి ప్రాధాన్యత వున్నప్పుడు, విద్యార్థి వుద్యమానికి కూడ రాజకీయ వాతావరణం రాక తప్పదు. ఏ వుద్యమానికైనా ఈ పరిణామం తప్పదు. మొట్టమొదటి రోజుల్లోని యూరోపియను కార్మిక సంఘాల నడివడిని గమనిస్తే, ఆయా దేశాల రాజకీయ పరిస్థితి యొక్క ప్రభావం ఆ సంఘాల ప్రాతినిధ్యం మీద వుండనే వుండేది.

అందువల్ల నేను చెప్పబోయ్యే విషయాన్ని చక్కగా గ్రాహ్యం చేసుకోటానికి మీరీ విషయాన్ని గమనంలో వుంచుకోవాలె. ఏమంటే విద్యార్థులు గాలిలో పెరిగి, గాలిలో జీవించేవారు కారు విశాలమైన మానవసమాజంలో వారు సభ్యులు. కనుక ఆ సామాజిక స్థితిలో వుండే మహోత్తర వుద్యమాల ప్రభావం తప్పకుండా విద్యార్థి వుద్యమం మీదికి ప్రసరిస్తుంది.

మొదటి రోజుల్లో.

ఈ విద్యార్థి వుద్యమం వివిధ దేశాల్లో వివిధ రీతులుగా ప్రారంభమయింది. 1929 వ సంవత్సరపు ఆర్థిక క్షోభతో విద్యార్థి లోకంలో మంచి సంచలనం ప్రారంభమైనది. అదివరకే యూరోపియు మహాసంగ్రామానంతరం పాతప్రపంచపు అభిప్రాయాలకు పట్టువీడిపోయింది. నూతన అభిప్రాయాలకోసం ప్రాకులాట మొదలయింది. అయిప్పటికి విశ్వవిద్యాలయ ప్రపంచంలోకి ఈ సంచలనం త్వరగా చొచ్చుకొన లేకపోయింది. కాని 1928 లో మంచి ప్రారంభమైన ఆర్థిక క్షోభ యూరోపియను సమాజాన్నంతా కూడా ఆలోచనకు ప్రేరేపణ చేసింది. లండను యూనివర్సిటీ ఆచార్యపురుషులైన లాస్కీ, జోడ్, హాల్డేను మున్నగు సుప్రసిద్ధ సైంటిస్టులు ఆలోచించి సామ్యవాద ధోరణిలోకి వచ్చినారు. విద్యార్థి లోకంలో ఆలోచన ప్రేరేపణ చేయడానికి వీరు కారణభూతులైనారు.

ఇంగ్లాండులో విద్యార్థులు.

విద్యార్థులతో కలసి కొన్ని ప్రదర్శనాల్లో ఈ ఆచార్యులు కూడ వచ్చేసేవారు. ఇండియా సమస్య మీద లాస్కీగారు బహిరంగ ప్రకటనలో బ్రిటిషు ప్రభుత్వాన్ని ఖండించేవారు.

హిట్లరు జెకోస్లోవేకియాను, ఆస్ట్రియాను, ఆక్రమించుకున్న రోజుల్లో చేంబర్లేను మంత్రి వర్గపు పాలసీని ఖండిస్తూ ఆంగ్ల విద్యార్థులు గొప్ప ప్రదర్శనాలు చేశారు. జెకోస్లోవేకియా స్వాతంత్ర్యాన్ని హిట్లరు నాశనం గావించినపుడు లండనులో జరిగిన విద్యార్థి ప్రదర్శనం మరువరానిది. నాకింగ్లాండు ఆమహా సంరంభాన్ని చూచాను. ఆంగ్ల దేశం యొక్క అన్ని ప్రాంతాలవారు ఉత్తర ఐర్లండు, వేల్సు, స్కాట్లండునుండి వచ్చిన విద్యార్థులు అందులో వుండినారు. ఎంపైరు స్టేడియం మైదానంలో వుండినారు. సభ జరిగింది. పదివేల మంది కక్కడ జాగా వున్నది. ఆ నాడా స్థలం క్రిక్కిరిసిపోయింది. షుమారు 12 వేలమంది హాజరైనారని ఆనాడు అంచనా వేయబడింది.

బ్లూంసుబరీ నగరంలో విద్యార్థులు చైతన్య వంతులై స్టడీసర్కిలును గలిగియున్నారు.

లండనులో మార్క్సు భవనంలో మార్క్సు తత్వ సిద్ధాంతాలపై విద్యాబోధన జరుగుతున్నది. బ్రిటిషు లేబరుపార్టీ నిద్రపోయినట్లు వున్నది కనక, గొప్ప ఆందోళన గల్గించే విషయాలుంటేనే తప్ప, మిగతా సమయాల్లో విద్యార్థిలోకంలో సంచలనం కన్పించదు. అందువల్ల సంచలనం కలిగినప్పుడు లేబరుపార్టీ రాజకీయాలు ఖండించబడవని.

ఫ్రాంసుదేశంలో:

ఇక ఫ్రెంచివిద్యార్థుల పోకడలను గమనిస్తాం: "స్పష్టంగా లేని విషయం ఫ్రెంచి కానేకాదు." అనే సుప్రసిద్ధమైన సామెత ఒకటి వున్నది. అది నిజం స్పష్టమైన ఫ్రెంచిభాష వలెనే ఫ్రెంచి సంస్థలు కూడ నిర్దిష్టమైన విధానాన్ని అనుసరించి వుంటవి. ముఖ్యంగా విద్యార్థుల కమిటీ అనే సంస్థ ఫ్రెంచి ప్రధాని దలాడియరు, విదేశాంగ మంత్రి బానేగార్ల హిట్లరును సంతృప్తిపరచే విధానాన్ని ఖండిస్తూ ఈ సంస్థ విద్యార్థి ప్రదర్శనాలను ఏర్పాటు చేసింది. 150 వ ఫ్రెంచి విప్లవ సాంవత్సరిక ఉత్సవాన్ని ఫ్రెంచి ప్రభుత్వం జరిపినప్పుడొక తమాషా జరిగింది. ఫ్రెంచి విప్లవం ప్రజావిప్లవం ప్రజలవల్ల వచ్చింది. కాని ఫ్రెంచి ప్రభుత్వం తాము ఏర్పాటు చేసిన ప్రదర్శనాల్లో సామాన్య ప్రజలకే విశిష్టమైన భాగస్వామ్యం లేకుండా చేసింది. విద్యార్థుల కమిటీ దానికి విరుగుడు మందు వేసింది. సామాన్య ప్రజలందరినీ తీసుకపోయి బాస్టిల్, ఫ్రెంచి విప్లవ తత్వ ప్రాముఖ్యత ఉపదేశించబడినది. ఇంకా విన్నండి! రోము నగరంలోని ఫాసిస్టు విద్యార్థులు "కార్సికా కావాలె" "టునిసు కావాలె" అంటూ గావు కేకలు వేసినారు. కార్సికా, నీసు ఇవి రెండు ఫ్రెంచి పట్టణాలు. ఫ్రెంచి ప్రభుత్వం ముసోలినికి ఘట్టిగా జవాబు చెప్పడానికి తటపటాయిస్తున్నది. అప్పుడీ విద్యార్థుల సంస్థ ముందుకువచ్చి గొప్ప విద్యార్థి ప్రదర్శనాన్ని ఏర్పాటు చేసింది. "రోము నగరం కావాలె" "మిలాను నగరం కావాలె" అంటూ వ్యంగ్యమైన నినాదాలు పలుకుతూ ఫ్రెంచి విద్యార్థులు పారిసు వీధుల వెంట వూరేగినారు. ఈ సందర్భంలో, గమనించినారా, ఇటలీలో ఫాసిస్టు విద్యార్థులున్నారు. ప్రపంచమంతా విద్యార్థులున్నారు. అయితే ఆయా దేశాల రాజకీయాల ప్రభావం ఆ దేశపు విద్యార్థి జీవనంమీద వుంటుంది.

అమెరికాలో:

ఇక అమెరికాకు పోతాం. అక్కడ ప్రెసిడెంటు రూజువెల్టు వారి ఆశ్వాస్యం క్రింద "జాతీయ విద్యార్థి సమితి" ఏర్పడింది. "యుద్ధాన్ని పాసిజాన్ని నిరోధించే సమితి" అనే పేరును మీరు వినే వుంటారు దాన్ని ఏర్పాటు చేసింది. ఈ జాతీ. సమితి వారే. ఇంతే గాక అమెరికా యువజనోద్యమాన్ని కూడ వీరు సృష్టించినారు. యువజనోద్యమం చాలా ప్రాముఖ్యమైనది. అదివరదాకా ఏ స్కూల్లో బడిపిల్లలు సంఘాలుగా ఏర్పడేవారు. అంతేగాని దేశమంతా అందరు అన్ని స్కూళ్ళవాళ్లు కలసి ఒకటే సంఘంలోకి వస్తామనే ప్రయత్నం లేదు. దీనికి కారణం అమెరికాలోని మొదటి రోజులనాటి ప్రారంభమిక కార్మికుల సంఘటనలలో వుండేలోపం. పరిశ్రమల వల్లగాక, ఏశాఖకాశాఖవారు కార్మికులు ప్రత్యేక సంఘాలు నెలకొల్పేవారు. అదే దోవను బడిపిల్లలు త్రొక్కినారు. కార్మికులందరిని పారిశ్రామికంగా ఐక్యం జేసేందుకు అమెరికాలో యిప్పుడు తీవ్రమైన వుద్యమం వచ్చింది. అట్లానే యువకులందరిని కూడా ఒకటి చేయవలెనని సంకల్పం కలిగింది. దీనికింకో కారణం కూడా వున్నది. ఆర్థిక క్షోభ అమెరికాను కూడ అంటింది. అందువల్ల మధ్యతరగతి యువకులలో, "నిరాశ" కలుగడం జాస్తి అయింది. యువకుల స్థితిగతులను గురించిన ఆలోచన, తత్ఫలితంగా సంచలనం, ఆందోళనకు దిగడం, ఆ సమయంలో యువజనోద్యమం వచ్చి అసంతృప్తి వ్యాపించి యువకుల దృష్టిని, దేశ సౌభాగ్యం అర్థిక న్యాయం కోసం పోట్లాడేటందుకని మరల్చగలిగింది. ప్రపంచ యువజన కాంగ్రెసు అమెరికాలో జరిగింది. ఈ విద్యార్థి ఆందోళనా కృషి ఫలితాన్ని, నిదర్శనా పూర్వకంగా తెలుపుతాను. అలబామా ప్రాంతంలో స్కాట్సుబరో నగరంలో 9 మంది నీగ్రో బాలురపై అన్యాయంగా "రేప్" కేసు పెట్టబడింది. ఈ బాలురు రైలుబండిలో టిక్కెట్లు లేకుండా ప్రయాణం చేశారు. టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేసినందుకు వాళ్ళ మీద కేసు పెట్టడానికి వీల్లేదు. కాబట్టి ఇద్దరు తెల్లజాతి భోగంపిల్లలను తెచ్చి వాళ్ల వాఙ్మూలంతీసుకొని, వాళ్ళను ఈ బాలురు (9 ఏండ్లనుండి 15 ఏండ్లలోపు వయస్సుగలవాళ్లు) బలవంతంగా చెరిచినారని నేరారోపణ చేయబడినారు. అన్నెం పున్నెం ఎరుగని బాలురు బడిపిల్లలు. అందువల్ల జాతీయ విద్యార్థి సమితివారు ఈ కేసును తీసుకుని, ఆందోళన చేసి, బాలురను విడిపించినారు. ఈ ఆందోళన ప్రపంచమంతా తెలిసిన విషయమే.

అంతర్జాతీయ బ్రిగేడు.

స్పెయినుదేశానికి వెళ్లిన అంతర్జాతీయ బ్రిగేడులో అత్యధికులు విద్యార్థులు. మొట్టమొదట సారి ప్రపంచ చరిత్రలో కమ్యూనిష్టు అంతర్జాతీయ పార్టీ పిలుపువిని అన్ని దేశాల విద్యార్థులు స్పెయిను సహాయార్థం ప్రాణాలొడ్డినారు.

చైనాలో.

చైనా దేశంలో అఖిలచైనా జతీయ సంస్థ నిర్మాణానికి కారకులు విద్యార్థులు. జపాను దాడి నెదుర్కొనుటకు చైనా మళ్లీ కూమింటాంగు, కమ్యూనిష్టు పార్టీలకు కలయిక తెచ్చినదానికి చాలవరకు కారణభూతులు విద్యార్థులు. చైయాంగు కైషేకును పట్టిడి జేసి ఆతివాదులతో కలియ చేసినవారు విద్యార్థులు.

తరువాయి 15 పేజీలో—



ఆమె కళ్ళల్లో ఆమె హృదయావేదన: "విశ్వమోహినిలో" లలిత

ప్రపంచ సమాఖ్య

(చుండి జగన్నాథం)

ఇప్పుడు జరిగే మహాసంగ్రామానంతరం చాలా గొప్పమార్పులు జరుగుతవనీ, అన్ని దేశాలు కలసి ఒక సమాఖ్యగా అయితే చక్కగా వుంటుందనీ నెహ్రూజీ అంటారు.

భారత కార్యదర్శి ఆమెరీకూడా సమాఖ్య సూత్రానికి అనుకూలంగా వ్యాఖ్యానిస్తున్నాడు. కాని బ్రిటిషు సామ్రాజ్య సమాఖ్య ఆదర్శవంతమైనదని, ఇండియా అందులో వుండి, అభివృద్ధి పొందవచ్చునని. స్వేచ్ఛ, సరిసమానత్వము- రెంటిని గల్గి భారతభావి భాగ్యోదయం ఇందులో పునాదులు త్రవ్వుకుంటుందనీ ఆమెరీగారంటారు.

ఈమాట నెహ్రూ పండితునికి గిట్టనేలేదు. సామ్రాజ్యము అనేపదమే ఆయనకు వినిపించరాదను. బ్రిటిషుసామ్రాజ్య తత్వమైనాసరే ఆయనగారికిష్టపడదు. అంతేగాక, ఆయనగారి తండ్రి జీవితము, ఆయనగారి స్వీయజీవితము ఇంతవరకూ బ్రిటిషుసామ్రాజ్యతత్వంతో పోట్లాడుతూనే గడిచిపోయింది. కనక సమాఖ్య మంచిదేగాని సామ్రాజ్యం సుతరాం వల్లగాదంటాడు.

సామ్రాజ్యంసమాఖ్య:

సామ్రాజ్యానికి సమాఖ్యకు అంతవైరుధ్యం వున్నదా?

మాటలపై పూతలతో రెంటిని సమన్వయపరిచే ఆంగ్లరాజకీయవేత్తలకు రెండూ వకటే. బ్రిటిషుసామ్రాజ్యానికి, కామన్వెల్తు ఆఫ్ నేషన్సు అని వీళ్లు పేరుపెట్టినారు. కామన్వెల్తు అంటే ప్రజారాజ్యం. నేషన్సు అంటే దేశాలు లేక జాతులు అనిఅర్థం. అంటే వివిధదేశాలు లేక జాతులు స్వేచ్ఛగాకలిసి ఏర్పరచుకున్న సమాఖ్య అన్నట్లు అర్థమవుతుంది.

ఇది నిజమేనా?

మొదటిమాట, కామన్వెల్తు అంటే ప్రజారాజ్యం సామ్రాజ్యం క్రిందవుండే ఎన్నిదేశాల్లో వున్నదో గమనించండి. నేనడిగేది, ఆఫ్రికాలోని బ్రిటిష్ సోమలీలాండులో వున్నదా? లేదు. బ్రిటిషు కామరూన్సులో వున్నదా? లేదు. ఇంకా అక్కడుండే ఇతర చిన్న వలస ప్రదేశాల్లో వున్నదా? లేదు. ఇక దక్షిణాఫ్రికా యూనియన్‌లో మాత్రమేవున్నది. ఆ తర్వాత ఆసియా ఖండానికివస్తే, ఇండియా దేశంలో ప్రజారాజ్యం యిప్పటికైనా ఏర్పరుస్తామనైనా బ్రిటిషు ప్రభుత్వానికి నిశ్చయమైన సంకల్పం గల్గినదా? దానికంకా ఎన్నోషరతులు, ఆక్షేపణలు కన్పిస్తూనే వున్నవి!

ఇంక కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండు దేశాల్లో ప్రజారాజ్యంవున్నదనే చెప్పాలె. ఇంగ్లండులో సరేసరి.

కనక, సామ్రాజ్యంలో కొంతవరకు ప్రజారాజ్యం వర్థిల్లే దేశాలు ఏ మాత్రమేవున్నవి. అవి చిన్న దేశాలు. ఘనతా అన్యజాతి వైశాల్యంగల భూభాగంలో ప్రజారాజ్యంలేదు. నిజానికి అట్లావుండడానికివీలులేదు. కారణమేమంటారా?

తల్లి, పిల్లదేశాలు

తల్లిదేశానికి ఏదో ఒక నిశ్చితమైన ఆర్థికప్రయోజనం లేకపోతే పిల్లదేశాలు దేనికి? లోకంలో ఎవరేపని చేసినా, ఏదోఒక లాభాన్ని అపేక్షించి సాధారణంగా చేస్తారు. సామ్రాజ్యంవల్ల ప్రత్యేలాభంకంటే జాతిలాభం ఇంకలేనివల్ల వస్తుంది? పిల్లదేశాలనుండి ముడిసరకులు తల్లిదేశానికిపోయి, పారిశ్రామిక సామగ్రిగా తయారై తిరిగి ప్రపంచపుమార్కెట్టులోకి వస్తవి. తల్లిదేశపు సంరక్షణకోసం, పిల్లదేశాల విదేశాంగనీతిపైన తల్లిదేశాలకి కంట్రోలు వుండవలసిన అవసరం వున్నది. ఈరెండుపనులు బ్రిటిషు దీవులకు తమ సామ్రాజ్యంవల్ల, దిగ్విజయంగా ఇంతవరకు నెరవేరుతున్నవి. కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండు దేశాల సైన్యాలు, దక్షిణాఫ్రికా సేనలు ఇంగ్లండుతో పాటుగా యుద్ధంలో మునిగియున్నవి. సామ్రాజ్యంలోని ఇతర రాజ్యాలను అడగవలసిన పనిలేకుండానే వాటితరఫున బ్రిటిషు ప్రభుత్వమే శత్రువుతో యుద్ధాన్ని ప్రకటించింది.

దీనివల్ల మనకు స్పష్టమైన విషయమేమంటే, బ్రిటిషు పారిశ్రామిక ఔన్నత్యానికి, బ్రిటిషు దీవుల సంరక్షణకు ఆత్యావశ్యకమైనది ఈ బ్రిటిషు కామన్వెల్తు ఆఫ్ నేషన్సుఅనే బ్రిటిషు సామ్రాజ్యం.

కావలసిందేమిటి?

అయితే ప్రపంచానికికంతా యిప్పుడు కావలసిందేమిటి? బ్రిటిషు దీవుల్లాగానే, అన్నిదేశాలు పారిశ్రామికంగా ఉన్నతస్థితిని పొందాలె. అన్ని దేశాలు భద్రంగా రక్షింపబడవలె.

అట్లాలేకుండాపోతే, ఒక దేశంకొరకు, మరికొన్ని దేశాలు త్యాగం చేయవలసి వస్తుంది. త్యాగం గొప్ప లక్షణమే. కాని స్వేచ్ఛగాచేసిందే నిజమైనత్యాగం. బలవంతంగా, విధిలేక చేయవలసిన త్యాగం బానిసలు చేసేత్యాగం.

మన నిజస్థితి:

మనకు స్వతంత్రం లేదుగనక, బ్రిటీషు దీవులకు ఏదిమంచిదో, అదే మనకు మంచిదిగా యిప్పుడున్నది. ఇండియా భౌగోళిక, చారిత్రక స్థితిని చక్కగా గమనించి మన భావి రాజకీయస్థితిని నిర్ణయించుకుంటే, నిజంగా మనకెటువంటి రాజకీయ సంబంధం ఎవరితో వుండవలెనో బోధపడుతుంది. అప్పుడు నెహ్రూపండితుని వాక్యాలు అర్థమవుతాయి.

ఇండియా, చైనాలకు పోలికలు:

ఇండియాదేశం వుండేది ఆసియాఖండం. ఈ ఖండంలో మన దేశంవలెనే ప్రాచీనమైన దేశం, అధికమైన జనాభాగల దేశం చైనాదేశం. మనదేశంలో ఉద్భవించిన బుద్ధుని మతస్థులే చైనావారు. ఇది ప్రాచీన విషయం.

ఇక ఆధునిక విషయం. యూరోపియను సామ్రాజ్యవాదపు సంకెళ్ళనుండీ, జపాను దాడినుండి దేశాన్ని సంరక్షించుకుని ప్రజారాజ్యాన్ని స్థాపించవలెనని చైనా జాతీయోద్యమం [illegible]. చైనా జాతీయవాదుల ప్రభుత్వం కూడ ఒకటి వున్నది. ఇండియాలో ప్రచండమైన జాతీయ పోరాటం కాంగ్రెసు ఆధ్వర్యాన సాగుతున్నది. చైనాలోవలె జాతీయ ప్రభుత్వము అని చెప్పుకో దగిన ప్రభుత్వశక్తి ఇండియాప్రజల కింకా హస్తగతం కాలేదు. కాని కాంగ్రెసుతప్ప రెండవది ఇంక దేశంలో రాజ్యంచేయలేదని రుజువయిపోయినది.

ఇండియా చైనాల కలయిక:

ఈ ప్రకారంగా రెండుదేశాలు ప్రజారాజ్యాలై వర్థిల్లవలెనని కృషిచేస్తున్నవి. ఇప్పుడు జరిగే ప్రపంచసంగ్రామం, నియంతృత్వ నిరంకుశత్వంనుండి లోకాన్ని తప్పించి ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికే అనిగదా అంటూవుండేది? కనక నెహ్రూపండితు డన్నట్లు ఇండియా, చైనాలు ఆసియాలో ఒకటైతే, జపాను గెలలేదు. తూర్పు ఆసియాలో జపాను గెలవడానికి ఇంతకన్నా అడ్డుకట్ట వేయలేరు.

చైనా- జపాను యుద్ధ ప్రారంభంలోనే నెహ్రూగారు గావించి పత్రికలలోనే చెప్పలేదా? భారతదేశం స్వతంత్రదేశం అయివుంటే, మందులుకాదు, మందుగుండు సామాను, సైన్యాలు చైనా సహాయార్థం ఇక్కడి నుంచి పోయి వుండేవని.

మళ్లీ సామ్రాజ్య తత్వంవస్తే?

అయితే ఇండియా చైనాలుకలసి సామ్రాజ్య వాదం ఆసియాలో [illegible] అట్లుజరుగనివ్వకుండా, ఆసియా ఖండాన్నికాపాడే శక్తులు, ఇండియా చైనా జాతీయోద్యమాల్లో వున్నవి. ఈ అతివాదశక్తులు నానాటికి చైతన్య వంతమయి, బలపడిగల్గి, బలీయమై, ఇండియాచైనా జాతీయోద్యమాలను సామ్రాజ్యవాదపు ధోరణి నుండి రక్షించగలవని నమ్మవచ్చును. ఈ శక్తులు ఎంత గొప్పవయితే, అంత రక్షణ భద్రత పరిశుద్ధమైన ప్రజాస్వామ్యానికి కల్గుతుంది.

ఆసియా స్వాతంత్ర్య రక్షణ:

ఇండియా చైనాలుఒకటైతే, ఆసియాలోని ఇతరరాజ్యాలు ఏమవుతాయి? బర్మా, తూర్పు ఇండియా దీవులు, మలయా ద్వీపకల్పం ఇవన్ని తమ స్వాతంత్ర్యం ప్రకటించుకుంటే, జపానువాదివల్ల భయపడవక్కరలేదు. ప్రజారాజ్యాలైన చైనా ఇండియాలతో కలసి ఆదేశాలు సమాఖ్యగా ఏర్పరచుకోవచ్చు. జపాను ఆస్ట్రేలియా న్యూజిలాండు, ఫిలిప్పైను దీవులు కూడా ఈ సమాఖ్యలోకి రావచ్చు.

సోవియటు రష్యా తోడ్పాటు:

ఈసమాఖ్యకు హృదయపూర్వకంగా సోవియటు రష్యా తోడ్పడుతుంది. అప్పుడేమవుతుందో చూడండి. ఆసియా ఖండంలోని పెద్దపెద్ద దేశాలు మూడు రష్యా, చైనా, ఇండియాలు ఒకటై ఆసియాలో ప్రజారాజ్యాన్ని వర్థిల్లచేస్తే ప్రపంచానికంతా మార్గదర్శకమవుతుంది. టర్కీ కూడా ఈసమాఖ్యలోకి వస్తే ఆసియాఖండానికి ఇక యుద్ధాలురావు. ఆర్థిక పీడవుండదు.

ఆఫ్రికాస్థితి:

ఇంక ఆఫ్రికాఖండం వున్నది. దక్షిణాఫ్రికా యూనియన్‌లో తప్ప, మిగతచోట్ల రాజకీయ చైతన్యం చాలాతక్కువ. అందువల్ల ఆప్రదేశాలు దక్షిణాఫ్రికా యూనియన్, లేక ఇతర యూరోపియన్ దేశాలవారి ప్రాబల్యంక్రింద చాలాకాలం వరకు వుంటవి.

దానివల్ల యూరపులోని పెద్దరాజ్యాలవారికి సామ్రాజ్యతృష్ణ వుండనే వుంటుంది. అందువల్ల మళ్ళీ యుద్ధప్రయత్నాలు వుండనే వుంటవి. దీనివల్ల యూరపుదేశాలన్నీ కలసి సమాఖ్యగా ఏర్పడడం అసంభవం. ఆఫ్రికాలో సామ్రాజ్యం కోసం తన్నులాట వుండేంతవరకు యూరపులో సమాఖ్య కలలోనివార్త - ఈలోపుగా సామ్యవాద ప్రభుత్వాలు యూరపులో వస్తేతప్ప.

యూరపులో సామ్యవాదం:

యూరపునంతా అవతరించి, ఒకకట్టుబాటులో ఖండాన్నంతా [illegible] సామ్రాజ్యాని [illegible] యూరపులో వచ్చే సూచనలు ప్రస్తుతం కనపడటంలేదు. వస్తే ఒకటి రెండు దేశాల్లో సామ్యవాద ప్రభుత్వాలు రావచ్చు. అవి సోవియట్ రష్యాతో సమాఖ్యగా కలువవచ్చు.

యూరేషియను సమాఖ్య:

అప్పుడు యూరపులోని ఆసమాఖ్యకు ఆసియాలోని ఈసమాఖ్యకు- పరస్పరమైత్రి ఏర్పడితే, యూరేషియనుసమాఖ్యకుపునాదులేర్పడతవి.

ప్రపంచ సమాఖ్య:

ఈరెండు సమాఖ్యలందు సోవియటు రష్యా చేరియుండడం గమనించదగిన విషయం.

ఈ యూరేషియను సమాఖ్య ప్రపంచ సమాఖ్యకు దారితీయగలదు.



బ్రిటిషు సైనికులు పొగముసుగులు ఉపయోగించడంలో శిక్షణ పొందుతున్నారు.

కథ.

రాజ్యం కాపురం ★

— శ్రీ నాదెళ్ళ రామకృష్ణశాస్త్రి.

అప్పటికి రాజ్యం మాయింటికి వచ్చి నాలుగు నెలలవుతుంది. క్రొత్తగా కాపరానికి అదే రావడం. ఇక మేమిద్దరము ఏవిధంగా కాలము గడుపుతూంటామో చేరే వ్రాయాలా. ఎల్లాగడపాలో అల్లాగడపుతున్నాం. మిమ్మల్నిగూర్చి చాలామంది ఏదో ఏదో అనుకుంటున్నారని విన్నాం. కొంతమంది చూసేనా, చిలకా గోరింకల్లాగ ఎల్లా వున్నారో అని కూడా అనుకుంటున్నారని విన్నాం. అవునే ఒకందుకు సంతోషం. మరొకందుకు పట్టరానంత కోపం అట్టే వచ్చాయి. అప్పుడైతే అనేనో అన్నవాళ్లు ఎదురుగానూ చేతులో ఏదో ఉంటేనూ ఏదిబడితే అది చేసి పో! ఎవరితో చెప్పుకుంటారో - పోండి అని అందామనుకున్నా కాని పూర్ రిచర్డ్ అన్నట్లు సహనన్ను (ఓర్పు) ఉంటమే ఉత్తమోత్తమమని తోచింది. ఎంచేతో మాత్రం నాకేమీ అర్థం కాదే. దీనికిట్లా ఆరాతీస్తే అందరికీ ఇట్లా మాకే వచ్చాయి. ఎందులో నంటారేంటి, సుఖంగా అనురాగంగా మాటామంతీ లేకుండా అటుపోటు లేకుండా కాపురం గడుపుకుంటున్నాం కాబట్టి, ఏం! మీరే గడుపుకుంటున్నారా! ఇక ప్రపంచంలో ఎవరూ గడపటం లేదేంటీ అని పాఠకులు ప్రశ్నిస్తారేమో! మామటుకు మాకు ఈ ప్రపంచంలోనే ఎవ్వరూ ఇల్లాగ ఉండరని పించేది ఒక్కొక్క సమయంలో ఆ పూర్వ పుణ్యమెంతో మాకే తెలిసేదికాదు. ఏమైనా ఉంటుందా అని నేను మా రాజ్యం ఒక్కొక్క రాత్రి దీర్ఘంగా ఆలోచించటం మొదలెట్టేవాళ్లం. ఎంతసేపటికీ తెగేదే కాదు. ఈ ఆలోచనలోనే రాత్రి 12 గంటలయ్యేది. మా నాయనమ్మ నాయనా కృష్ణా! ఇంకా నిద్రపోలేదుట్రా అంటూండేది అర్ధరాత్రివేళ లేచి. లేదు! ఇప్పుడే పడుకుంటున్నాం అని ఏదో సమాధానం ఒకటి ఇచ్చేసి ఇక పడుకుందామని అనుకునేవాళ్లం, నిజానికి చెప్పాలంటే! నేనుమాత్రం నిద్రపోదామనే ఉద్దేశంతో పడుకునేవాణ్ణి. మా రాజ్యం నిద్రపోనిస్తే నేనా పోవటమనేది కల్లటం. కాస్సేపువినా! చూద్దాం! ఏం చేస్తుందోనని పలక్కుండా ఉంటినా! చాల్లేస్తురు- మీ చెప్పరు మీరూను- మీ గ్గాంగతిగింది. ఎవరైనా వింటే నవ్విపోతారంటు రగ్గులాక్కొని కటిక నేలమీద పడుకునేది. అప్పట్నుంచి మాస్తే నా ప్రాణం ఎంతమాత్రము ఓర్చేది కాదు. నన్ను బతిమాలటమయిందిగా ఇక నేను మళ్లీ యథాస్థానానికి లాక్కొచ్చేసరికి తాతలు తెలుపుకొచ్చేవాళ్లు! యథాస్థానాన్ని అలంకరించడంతో సరిపోయిందీ. ఉన్న నాటకమంతా తెరవెనుక ఉండనే ఉన్నది. నాటకమంటే అందరూ నవ్వుమాసి ఆనందించే నాటకం మాత్రం కాదుసుమా! మా నాటకం మేమే చూసుకుంటాం మేమే ఆనందించుకుంటాం. ఇదుగో ఇటు చూడండి. అని ఏమిటో చేసేది దక్కిక్కన వెంటనే "నాకిగికొగిలి చేరగరారా" అని అనేది. ఊ! ఉహూ! వారెవా! అనుకుంటూండేవాణ్ణి. ఈ మాపిలాసాలతోనే తెల్లవారవచ్చేది. మావిలాపాలు - మాచే మాంసురాలు చూసి ఓర్వలేక తూర్పుదిక్కున ఏయులుదేరేవాడు లోకబాంధవుడు, ఆయన వచ్చాక మా ఆటలు సాగేవి కావుకే. తెల్లవారంగానే నేను ఆకలికి ఆగలేక ఏకేవాలయయానికి వెళ్లి టిఫిన్ చేస్తానో అని మా రాజ్యం "బ్లాక్" వలె నెంచేదికాదేకే. ఇదంటే మా నాన్నగార్కి కూడా మహా ఇష్టం అవటంవల్ల ఏం మాటాడేవారు కారు. మా అమ్మగారి వంటమాత్రం ఎల్లాంటి వాడికైనా ధయాంకళ్ళంవ చేసేట్టుగా ఉండేది. అంటే ప్రేమలేక కాదూ! చెడిపోతావనే ఉద్దేశ్యంతో చెప్పి చెప్పి, అవిడె ప్రాణం విసిగింది. ఏమన్నా ఏదు! నీకర్మమని మాటాడకుండా ఊరుకున్నది.

నన్నుమాత్రం ఏమైనా అనేదిగాని కోడలి ఒంటిమీదమాత్రం పూచికపుల్ల మాటమాత్రం అనేదిగాదు. వాదుచూడగా ఒక్కొక్కప్పుడు రాజ్యంమీదనే మా అమ్మకు ప్రేమ ఎక్కువా ఏమిటి అని అనిపించేది. పాపం! రాజ్యం ఎల్లాగో తెల్లవారుపడి 8 గంటలలోపలే కాఫీ తెచ్చి టేబిలు మీద ఉంచేది. ఉంచిన కప్పు కాఫీ నాకు తెలీకుండా లోపలికెళ్లేది. ఇంకా కాస్త ఇవ్వవూ! రాజ్యం! అనేవాణ్ణి తనుంచుకున్న దాన్ని చూసి పాపం! ఏం మాటాడకుండా - చిరునవ్వుతో తీసుకొచ్చి నోటికందిచ్చేది. తాగినట్టు తాగి ఇక్కల్లేదు నీవు త్రాగులే అనిలసేవాణ్ణి. ఓహో ఇందుకా ఏమిటి! చెప్పనూ! కథ! తమెంగిలి తినిపించాలనేనా! ఇంతే నా భాగ్యం! అని అంటూ గుటుక్కున కప్పుఖాళీచేసి చక్కాముక్కాలు చేతికిచ్చేది మూడో నాలుగో. ఇంతలోకి పేపర్ బాయ్ వచ్చి పేపర్ సార్ అనేవాడు. పేపరిచ్చి వెళ్లబోయే కుర్రాణ్ణి పిలిచి ఇదుగో ఈ నెల గృహలక్ష్మి ఇవ్వలేదేం? ఇంకా రాలేదా? రాంగానే వెంటనే తెచ్చివ్వు అని వెంటవెంటనే గుక్క తిప్పుకోకుండా ప్రశ్నల వర్షం కురిపించేది. పేపర్ బాయ్ ఉంటే ఉండని చెప్పేవాడు, లేకుంటే లేదండీ! రాగానే తెచ్చిస్తాను అని చెప్పిపోయేవాడు. వాడు వెళ్లంగానే ఇట్టే వచ్చి ఏమండీ! ఇవ్వాళ న్యూస్ ఏమిటి? హిట్లరేమంటున్నాడు! పేరిస్ నగరం పతనమైపోయిందా? ఇకముందు ఏ దేశం మీద కన్నేసేట్టున్నాడు - ఎట్లాగైనా హిట్లర్ యుగపురుషుడని చెప్పటంలో మీరూ నాతో ఏకీభవిస్తారా అంటూ ఉండేది. ఇటు పేపరని చదువుకోనా - అటు ప్రశ్నలకి తూ, చా తప్పకుండా జవాబులనే ఇచ్చుకోనా. ఏది ముందు? జవాబులు చెప్తేగాని ఊరుకోదు. అందుకని జవాబు చెప్పి మళ్లీ చదువుకుంటుకు ఉపక్రమించబోతూంటే- పేపరు కాస్తా చేతిలోనుంచి లాక్కొని తన దగ్గరుంచుకొని, ఇవ్వమని అడుగుతే చదవొచ్చులేద్దూ, తొందరేంలేదు, మించిపోయేదేంలేదు. పిచ్చాపాటి మాటాడుకుందాం అని అంటూండేది. అంతగా బ్రతిమాలుతూంటే ఏం చెయ్యమంటారు చెప్పండి? మరొకరైనా తప్పక లొంగిపోతారంటా నిర్భయంగా. ఇంతా మాటాడేముంది. వడ్లగింజలోది బియ్యపుగింజ.

(2)

మరురోజు ప్రొద్దున 9 గంటలప్పుడు పేపరు బాయ్ గృహలక్ష్మితో సహా ఎక్స్‌ప్రెస్ కిటికీలోనించి పడేసి వెళ్లిపోయాడట్లేవుంది. రాజ్యం కాఫీ తాగి, సిగదువ్వుకుంటూన్నప్పుడు ఏదేసిపోయాడంటు తీసుకొచ్చి చేతికందిచ్చింది తను గృహలక్ష్మి చూస్తూ. పేపరు చూచుకుంటు "అరెరే" అని అన్నా. వెంటనే ఏమిటో వచ్చి పడిందనుకొని ఏమిటేమిటి అని ప్రశ్నించింది ఆత్రంతో. ఏమిలేదులే పాపం! మా రంగాగార్ని అన్యాయంగా మెడ్రాసులో అరెస్టు చేసారు కారణం చెప్పరు- నిడుబ్రోలు వదలకూడదంటారు- ఎక్కడా మాట్లాడకూడదంటారు- తమ్ముడు లక్ష్మీనారాయణగార్ని సన్నగా మొన్ననే విడుదలచేసారు కోటి తాళంవేస్తూ అని చెప్పేసరికి, పాపం! ఎంత నిర్దయతో వదుర్తుందండీ ప్రభుత్వం అని ఏదో ఆలోచనలు చేస్తున్నట్టుంది. ఇంతలో "అన్నా" దగ్గరనుంచి ఉత్తరం వచ్చింది. ఏమ వ్రాసుంటాడా ఆత్రుతతో విప్పి- ఏమి వ్రాసాడో తెలుసా. కొడుకుపుట్టేడు తల్లీ వాళ్ళో జ్ఞాపకాలని యమని. చాలా సంతోషించాను. సంతోషానికి కారణమేమిటంటూ టేబిలు మీద పడేసిన పేపరు రాజ్యం కూడా చూచింది. లోపల లోపల చాలా సంతోషించినట్టు ముఖచిహ్నాలవల్ల గ్రహించా. ఉత్తరం చూచి మళ్లీ టేబిలు మీద పడేస్తు నాకళ్లవంక ఆలోచనగా చిరునవ్వు- ఆత్రత చూపెడుతున్న చూపులతో చూచింది. లోపలున్న అభిప్రాయం మాత్రము తెలియచేయడానికి చాలాసిగ్గు వేసింది. ఎందుకా ఈమె ఇలాగ ఉందని ఆలోచిస్తే తీరా ఇదని తేలిందికాదు. కాని నేను మాత్రం అల్లాంటి విషయానికి సందు ఇవ్వక పోవటంవల్లను- ప్రతిక్షణంలో నిమగ్నుడనై యున్నట్లు కనిపించంట వల్లను ఆమె గృహలక్ష్మి కాగితాలు తిరగేస్తూ- ఇదుగో- ఏమండోయ్ వందేమాతరం, పరవిక్రయం ఫిల్ములు చూసేరా అన్నది. ఏం అన్నానూ అవా! ఎంలేదు! నేనిక్కడికి రాకముందు నేను, మా నాన్న వాళ్లం ఏలూరులోనే రెండు ఫిల్ములూ చూసేం ఇంతవరకు వచ్చిన తెలుగు ఫిల్ముల్లో, అగ్రస్థానాన్ని పొందేట్టుగా గోచరించాయి, మీరు కూడ ఒకసారి చూడండి అని అన్నది నేను చూసి ఉందనని తలచి. చూడని వాడి మాదిరిగా ఏం అంత బాగున్నాయా ఏమిటన్నాను బాగున్నాయా అని మళ్లీ ప్రశ్నిస్తున్నా- ఒకసారి చూస్తే మీకే తెలుస్తుంది, నేంచెప్పట మెందుకన్నది. ఐనా చెప్పమన్నా. అంటమే తడవుగా "అల్లుడుపార్ట్" ఏమి! బాగున్నదండీ అనిన్నది ఏం బాగుందేంటి? ఇంటిమీద గంతులెయ్యటమా అనిఅన్నా. సరే ఇంకేం చూసేనా ఈ నాటకమంతా అని పెదవిపిరిచింది. నేనూరుకోక ఈ కాలంలో అల్లుళ్లు అసహ్యంగా ఇక్కెక్కి నాట్యం చెయ్యటము ఒక్కరైనా చూస్తున్నావా- ఇల్లు తగలెట్టి చుట్ట కాల్చుకోడమా- పైగా భరతనాట్యమని పేరెట్టి ఆడటమా- ఇది భరత నాట్యమునకు కళంకము కాదా యేమిటి? భరతనాట్యాన్ని పరిహసించినట్టు ఎక్కువ చెయ్యటంగాదా- అసలు వాయువురాల్ని సముద్రంలో చంపివేయాలి- కథ కష్టాంతంగా తేల్చాలి- కథ ముగించటానికి మళ్ళీ మొదటికి వచ్చాడు- భాగమంతా కలగలుపులా ఉంది- ఇక పరవిక్రయమని అంటావు. ఆకేమంత పొడిచేసిందేమిటి- పీనాసికట్టె లింగరాజు లింగరాజుగారికి వంట మనిషేమిటి? కాకిగూళ్లు కొట్టి పాయిలో పుల్లలుగడి పెట్టంతటి మహానుభావుడు వెన్న తింటమిస్తూ- పోనీ తిండెట్లా వంటమనిషిని ఉంచుకుంటాడు అని అనుకుంటున్న ఎక్కడైనా ఆనకాశమున్నదా-

పెండ్లాం తన గదినిండా సువాసనలను కలుగజేసే సెంట్లు, యూజలైన్సు, స్నోస్, నిలువుటద్దాలు ఉంచినట్టు చూపడంలో అర్థమేమిటి? తీరా చూస్తే అసలు షేక్స్పియర్ నాటకాన్ని తుండిలో అనుకరించినట్టుగా గోచరిస్తూంది. హిందీ ఫిల్ములు చూడు! ఎంత నీతిదాయకంగా ఉంటాయో - సాంఘిక సమస్యలను ఎంతచక్కగా పరిష్కరించగలుగుతాయో - ఎంతచక్కని సునిశితమైన భావాలను మనుష్యులలో నాటింపజేస్తాయో నీవొకసారి చూస్తే ఇల్లాగా మాటాడవు నీ ధోరణిని మార్చుకుంటావు అని కొద్ది పాటి లెక్చరు కొట్టే గుక్క తిప్పుకోకుండా పల్లెటూరి బళ్లలో పాఠాలు వప్పచెప్పే పిల్లలమాదిరి. ఉంగయ్ పోరుండకల్లే ఉన్నట్టుగాటుండి మీ హోటళ్ళ వాళ్ళందరూ ఉండబట్టే ఆంధ్రరాష్ట్రము అంతకంతకు వెనక్కుపోతుందని, లేచి మంచినీళ్ళు త్రాగి మళ్లీవచ్చి కూర్చుని గృహలక్ష్మిలో ఏదో కథ చదువుకుంటున్నది. నేను పేపరు చదువుకుంటున్నా. ఇద్దరం చదువుకుంటున్నాం. దీంతో ఒకగంట మాకు తెలీకుండా గడిచిపోయింది తెలిసిగనకుంటే పట్టుకునేవాళ్ళమేమో. పేపరు చదవటం ఐపోయాక, ఈ సీరియల్లో వదుం వాళ్ళు బద్దకంవచ్చిందని. గృహలక్ష్మి చూస్తూ ఉన్నావిల్లా, లేచి నా పక్కకొచ్చి ఏమేమో చెప్పసాగింది. ఏం చెప్పిందో నాకేం తెలీదు. ఓపావుగంట దాకా. ఊ, ఊ అంటూనే ఉన్నా. సమాధానం ఏదో అర్థంపర్థంగా చెప్తూనే ఉన్నా. నా అర్థంపర్థ సమాధానాలు చూసి నేనేమిటో ఆలోచిస్తున్నానని అనుకుని కాస్సేపు విరామించి గృహలక్ష్మి కథలు చూపిస్తూ - ఇల్లాంటివి నేను కూడా వ్రాస్తే బాగుంటాయండీ అని అన్నది. చిరునవ్వు నా మొఖంమీద చిందులాడింది. అల్లా నవ్వుతారేమండీ అన్నది. ఏంలేదు - గృహలక్ష్మి కథలన్నీ మీవాళ్ళే వ్రాస్తూఉన్నారని బాగుంటున్నాయండీ అని అంటున్నా వల్లేఉంది అని. అన్నా కాదా ఏమిటి మరి అన్నది. ఏమిటేమిటి ఏవరికో తెలుగు రాదుగిరి కథలో తప్పు తక్కువవాళ్ల వన్నీ, మా పోటీవాళ్లు వ్రాసి మా పోటీవాళ్ల పేర్లు పెట్టి ప్రచురించేవి, తెల్సిందా అని అన్నా. ఓహో అట్లానా అని అంటు పోనీండి నాకుకూడా మీరొకటి వ్రాసివ్వండి నేను నా పేరు పెట్టి పంపుకుంటాను. నా కథలుకూడా మా అవ ప్రపంచం చూచి చదివి ఆహా! ఏం బాగా వ్రాసింది అని అంటుంది. ఈ మాత్రం చెయ్యలేకపోవడమిటి, మీరు వ్రాసి నాకిస్తున్నారని ఎవరితోనూ చెప్పనులే. అసలు అల్లా అనుకోవడానికి అవకాశాలు ఉండనే ఉండవు అని గట్టిపట్టు పట్టింది. ఏపట్టుపట్టినా మొండిపట్టు పడుతుంది. ఆగూడదుగాని కనిపడితే ఏదేళ్లా! ఎంకేస్తాం! తప్పక పోయింది. ఏమని వ్రాయమంటావన్నాను. ఏదో మీ యిష్టం వచ్చింది వ్రాయండి అని అన్నది. ఏం రాద్దామా అని ఆలోచించి కాసేపు ఏంతోచింది కాదు. చిట్టచివరకు మా రాజ్యం కాపురం అని పేరెట్టి వ్రాస్తానుసుమా అనిఅన్నాను, సర్వ హక్కులు మాకిచ్చేస్తినిగదా- పాఠకులు తనచెల్లి కాపురాన్ని గురించి వ్రాసిందను కుంటారులే అని అన్నది. సరేఅనితల ఊపుతూ వ్రాయటానికు ప్రారంభించ సాగం వ్రాసేసరికే ఇదంతా నా మీద చెబ్బకల్లే ఉన్నదే అన్నది. ఏమో నాకదంతా లేదు. ఏదో వ్రాసేస్తున్నాను అనిఅన్నా.

(3)

మరురోజు రాజ్యం దూరంగా పోయింది. ప్రొద్దున్నే నాకని ఉత్తరమయింది. ప్రొద్దున్నే దేవాలయానికెళ్లి నందిచ్చే తీర్థప్రసాదాలు సేవించి, మా రాజ్యానికి కూడా తెచ్చిద్దామని వానలో తడుస్తూ ఐనా వెళ్లొచ్చుకు మా నాన్నగారు నీవు కట్టుకుమాలిన నాకర్మంచాలక ఆ క్రింటి రోజున మావ్మను వాళ్లన్నయ్యవచ్చి నాలుగు రోజులుంచుకుని పంపిస్తానంటూ చెప్పి తీసికెళ్లిపోయాడు. మా అమ్మగూడా ముందాలోచన లేనంటూ ఒస్తున్నామురా అన్నయ్యా అంటు బయల్దేరింది. సరే ఏ. సి. యస్. ఉద్యోగంలో పికెటింగ్ వచ్చింది. ఇదిమాత్రం తప్పించుకునేదికాదు ఆరోజున మానిన్యి కబురుకు అంతరాయం కల్గించిన ఆ అగోచర భగవంతుడిమీద మింగలేనంత కోపంవచ్చింది. ఇదిమాత్రం కనపడ్డట్టుంటే అంత పని చేసేవాణ్ణి సర్వాలి ఏమైతే అర్థంచని ముందరపొయ్యి వెలిగించామనే కిరసనాయిలుపోసి అప్పటికే బాగామండనే మండదూ. అందులో వానలో తడిసిన కట్టెలు. ఫుట్టగొంచిపెట్టి వంట ప్రయత్నం చేస్తుంటే మా రాజ్యం చూసి "ఆ! బాగా చేస్తున్నావు అప్పా........ అని అన్నది. ఊ! నీమాటకు తక్షణుకొచ్చి అని అనుకొని నాకని నేను సాగిస్తున్నా. 11 గంటలయ్యాక కాలేదుటుంటే ఆకలి ప్రాణంపోతున్నదీ అని అన్నది. అవుతుం

——కొవర 14-వ పేజీలో

2-వ నెల్లూరుజిల్లా విద్యార్థి మహాసభ.

పైసభ ఆగస్టు తే 16, 17, 18 లలో నెల్లూరు పురమందిరమున మిక్కిలి జయప్రదముగా జరిగెను. ఈ సభకు జిల్లాలోని వివిధ పాఠశాలలనుంచియూ 40 మంది ప్రతినిధులు హాజరైరి.

ఊరేగింపు

తే 16 ది సాయంత్రం దాదాపు 300 మంది విద్యార్థులు విద్యార్థి పతాకము ఎగురవేయుచు పురమందిరమునుండి బయలుదేరి ముఖ్యమయిన వీధులలో ఉత్సవముగ జరిపిరి. "స్వతంత్ర భారత్ కీ జై! విద్యార్థిసంఘాలు వర్ధిల్లు గాక! డిటెన్లన్లు రద్దుచేయాలి! కొట్టు తిట్టు పోవాలి! సంలతత్వము నశించాలి! నిరక్షరాస్యతను నిర్మూలించాలి! సామ్రాజ్యవాదయుద్ధాలు నశించాలి!" అనే వినాదాలతో మిక్కిలి ఉత్సాహపూరితులయిన విద్యార్థులు యిద్దరిద్దరుగా దాదాపు మూడు ఫర్లాంగులు నిలువబడి బాటకు ఆటంకము లేకనూ ప్రజలకు ఆనందమునిచ్చుచు ఉత్సవమును జరిపిరి.

పతాకోత్సవము

తే 17 ది ఉదయమున నే సరిగా 8½ గం॥లకు విద్యార్థి పతాకోత్సవము శ్రీయుత గాలి నారాయణరావు M. A. L T గారిచే జరుపబడెను. 500 మంది విద్యార్థులకు తక్కువ లేకుండ పతాక వందనమును గైకొనిరి. విద్యార్థిపతాకము "స్వాతంత్ర్యము, శాంతి, అభివృద్ధిని" సూచించుననియు ప్రతి విద్యార్థియు తన కష్టములను పోగొట్టుకొనుటకు, హక్కులను కాపాడుకొనుటకు విద్యార్థి సంఘములో సభ్యుడుగాచేరి తమ పతాకముక్రింద పోరాడవలయుననియు, విద్యార్థులకు తగిన స్వాతంత్ర్య మిచ్చువారి ఉత్సాహమును, ధైర్యమును స్థయిర్యమును, అరికట్ట రాదనియు ఉపాధ్యాయులు విద్యార్థులన్నను, విద్యార్థిసంఘములన్నను పెద్దపులి యనుకొనక వారికి తగినసహకారమిచ్చి ప్రస్తుత బానిస విద్యావిధానమునందు తగినమార్పులను తెచ్చి వారికి మేలొనరించ వలయుననియు, విద్యార్థులే భావిపౌరులుగాన ఇప్పటినుంచియు యిట్టి ఉత్సాహమును, ఔదార్యమును చూపించుట తన కెక్కువ సంతసమైనదనియు వారు గంభీరోపన్యాసము చేసిరి.

ప్రారంభోపన్యాసము

(పిమ్మట కాంగ్రెస్ మాజీమంత్రియగు శ్రీయుత బెజవాడ గోపాలరెడ్డిగారు ప్రారంభోత్సవమును జరిపిరి.)

దేశమందలి రాజకీయ పరిస్థితులను సమగ్రంగా పర్యాలోకనముచేసి! కాంగ్రెసు వర్కింగు కమిటీవారు తుదినిర్ణయమునకు త్వరలో రాగలరనియు, వారి నిర్ణయముల విమర్శించు అధికారము దేశములో ఎవరికైనను, విద్యార్థులకు హక్కుగలదనియు, దేశము యింకను ముందుకు తీసుకొనిపోవు సూచనల నిచ్చుటలో తప్పిదమేమీ లేదనియు, రాజకీయములలో విద్యార్థులు ఐక్యం లేకుండానే వుండజాలరనియు, భావి పౌరులగు విద్యార్థులు ఇప్పటినుంచి శ్రద్ధవహించి విషయగ్రహణం చేస్తేనేగాని ఉత్తరోత్ర వారి పౌర జీవనంలో ఉపయోగకారులు కాలేరనియు రెడ్డిగారు ఒకగంటకుపైగా ఉపన్యసించిరి.

నాయకుల సందేశాలు

తదుపరి అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులగు మౌలానా అబుల్ కలామ్ అజాదు గారును, రాధాబాయి సుబ్బరాయన్ సతిగారును, శ్రీయుత అయ్యదేవర కాళేశ్వరరావుగారును, శ్రీయుత కొట్రగడ్డ నారాయణరావుగారును శ్రీయుత జి. రాధాకృష్ణమూర్తి గారును మహాసభకు పంపిన సందేశములు చదువబడినవి.

అధ్యక్షోపన్యాసము

(పిమ్మట డాక్టర్ కె.బి. క్రిష్ణ M.A Phd (Harvard) తమ అధ్యక్షోపన్యాసము నిచ్చిరి ఉపన్యాసాన్ని క్రిష్ణగారు ఆంగ్లములో చదువగా, తెలుగులోకి శ్రీ చుండి జగన్నాథంగారు తర్జుమా చేసినారు.)

ప్రారంభంలో క్రిష్ణగారు యుద్ధకారణాలను గురించి చెబుతూ, రెండవ యిరోపా సామ్రాజ్య సంగ్రామం యొక్క స్వభావాన్ని మార్క్సిస్టు దృష్టితో విమర్శించి విపులీకరించినారు. ఆపిమ్మట విద్యార్థులకు కర్తవ్య ప్రబోధం ఈ విధంగా చేయబడినది.

బడిలో చెప్పే పుస్తకాలు చదివినంత మాత్రాన ప్రయోజనంలేదు. నిజమైన చరిత్రను, సైంటిఫిక్ దృష్టితో, సరియైన సామ్యవాద దృక్పథంతో వ్రాసిన గ్రంథాలను, విమర్శలను విద్యార్థులు చదువవలె యూరపు దేశంలో విశ్వవిద్యాలయాల్లో సామవాదం గుర్తించబడింది. ఇండియాలో అదిలేదు. సామ్యవాద గ్రంథాలుకొన్ని నిషేధింపబడినవి. మార్క్స్-లెనిను తత్వాన్ని గూర్చి గట్టిగా మాట్లాడకూడదు. దీనికంతా విద్యార్థులు లక్ష్యంచేయకూడదు. నిజం తెలుసుకోవాలె. మార్క్స్ లెనినతత్వాన్ని అవలంబించినందు వల్లగదా రష్యాదేశం అన్నిదేశాలకంటె భిన్నగా ఉన్నది. నిరుద్యోగం అక్కడలేనేలేదు గదా! జాతీయ సమస్య పరిష్కారమైనదిగదా! పారిశ్రామికంగా ఔన్నత్యంపొంది, కార్మిక సమస్యలు లేకుండా వున్నదిగదా! నిజమైన ప్రజల (కష్టజీవుల) రాజ్యం అక్కడనేగదా వుంటేది. ఇవన్నీ మీరు తెలుసుకోవాలె. మంచి ఓపిక కలిగి, నిమర్శక దృష్టితో పరికిస్తేగాని లాభంలేదు.

పుస్తకాలు చదువటంతోనే మీపని పూర్తిగాలేదు. మీచుట్టువుండే నిత్యజీవితంలో అనుభవకాన్న గొప్పవిద్య ఇంకేమున్నది! గొప్ప గొప్ప విద్యాంసులు లోకంలో కాలేజీలో పాఠాలు చదివికాలేదు. కాలేజీల గోడల సరిహద్దుదాటి బయటనున్న విశాల ప్రపంచంలోకి వచ్చి అక్కడ నిజమైనచదువు చేస్తున్నారు. గొప్ప విజ్ఞానాన్ని గడించినారు, కనుక పుస్తకాలు చదివేయడంలో తృప్తిపొందక సమాజంలో మీ స్థితిని గుర్తించి వ్యవహరించమంటాను.

సభ 12 గం॥లకు ముగిసెను. ఆరోజు మధ్యాహ్నం తిరుగ 4½ గం॥లకు మహాసభ సమావేశపరుపబడెను. శ్రీయుత ఎ. గంగాధరరావు B.A విద్యార్థి ఉద్యమమును గురించి చక్కని ఉపన్యాసము 1 గంట కాలము గావించిరి. ప్రస్తుతం విద్యావిధానమును బానిస విద్యావిధానముయని, ఆ కర్మాగారమునుంచి బయటికి వచ్చు ప్రతి విద్యార్థియు బానిస యగుచున్నాడనియును ఈ విధానము పోతేనే తప్ప దేశమునకు మేలులేదనియును చెప్పిరి. పైగా మనదేశములో చదువుకొన్న వారు తక్కువయి నప్పటికిన్నీ, దారిద్ర్యము, నిరుద్యోగము ఎక్కువగా నున్నదనియు దానికి కారణము ప్రస్తుత విద్యావిధానమేననియు సూచించిరి. అందుచే విద్యార్థులలో అయిష్టత సంచలనము కలిగి యిట్టి కష్టపరిస్థితులను చక్కపెట్టుకొనుటకయి విద్యార్థి సంఘములు స్థాపించుకొనిరి. విద్యార్థిగానుండు ప్రతివాడును సంఘములో సభ్యుడుగా చేరుట తన విద్యుక్త ధర్మముగా పరిగణించ వలయుననియు తాముచేయు పనిమీదను తమలోనుండు ఐకమత్యముమీదను విద్యార్థుల కష్టములు పోవుటగూడ ఆధారపడి యున్నదనియు చెప్పిరి. వారి ఉపన్యాసానంతరము 8 మంది విద్యార్థులు తమ గాయక నైపుణ్యముచే శ్రోతలను ఆనందాబ్ధిని ఓలలాడించిరి.

18 తేది ఉదయము సరిగా 8 గంటలకు సభ ప్రారంభమాయెను. తల్లిదండ్రుల సంఘము తరపున శ్రీయుత మన్నవతి హనుమంతరావుగారు M. A. B. L. ఒక ½ కాలము మాట్లాడిరి. వారు తాను అధ్యక్షుడుగానుండు సంఘము విద్యార్థుల కష్టములను పోగొట్టుటకును, తల్లిదండ్రుల నెత్తిమీదనుండు బరువును తగ్గించుటకు కోర్పరుపబడినదనియు, యికమీదట ఈరెండు సంఘములను కలిసి పనిచేసినచో తల్లిదండ్రులకును, వారి బాలబాలికలకును, మేలు కలుగుననియు, చక్కని శైలిలో మాట్లాడిరి.

వెంటనే వ్యక్తృత్వ పోటీపరీక్షలు జరుపబడెను. జాతీయ పోరాటమునందు విద్యార్థులు పాల్గొనవలెను అను సమస్యపై 8 మంది విద్యార్థులు బహుచక్కగా ఉపన్యసించిరి. శ్రీయుత మన్నవతి హనుమంతరావుగారు మామిడిపూడి వెంకట నరసింహంగారు శ్రీ ఆముంచర్ల గంగాధరరావుగారు జడ్జీలుగానుండిరి.

హైస్కూలు విద్యార్థియగు శ్రీ మల్లికార్జునరావుగారికి ప్రథమ బహుమతియు వి. ఆర్ కాలేజీ విద్యార్థియగు శ్రీ పి. వి. రాఘవస్వామిగార్కి రెండవ బహుమతి యివ్వవలయునని వారు నిర్ణయించిరి. అంతటితో సభముగిసెను.

తిరుగా మధ్యాహ్నము సమావేశము 4½ గం॥ ప్రారంభమాయెను. అప్పుడు ఈక్రింది తీర్మానములు ఏకగ్రీవముగా అంగీకరించబడెను.

వెంటనే నెరవేరవలసిన కోర్కెలు.

విద్యార్థులు యీక్రింది కోర్కెలను వెంటనే విద్యాలయాధికారులు తీర్చవలయునని కోరుచున్నారు.

(1) జిల్లాలోని ప్రతిస్కూలులోను, కాలేజిలోను, డిబేటింగు, లిటరరీ సంఘాలను ఏర్పరచాలి. వాటికి విద్యార్థులే అధ్యక్షులు కార్యదర్శులుగా ఉండవలయును.

(2) స్థానిక సంఘాలను అధికారులు గుర్తించవలెను.

(3) విద్యాసంస్థలలో సహకార సంఘాలు (Co-perative societies) స్థాపించాలి. వీటిలో విద్యార్థులకే ఎక్కువ పాలుండాలి.

(4) హైస్కూళ్లలో 8 వ నెల జీతము రద్దు చేయాలి.

—దీని కొరవ 12.వ పేజీలో



నవ్యకళావారి "మీరాబాయి"లో — మీరా (మిస్. చెలం)

వెల్లూర్ జైలులోని డిటెన్యూ బందీలు

ఇండియా రక్షణచట్టం క్రింద అరెస్టు చేయబడి వెల్లూరుకు పంపబడి యిటీవల విడుదలపొందిన నెల్లూరు కోఆపరేటివ్ బ్యాంకు కార్యదర్శి కే. కృష్ణారావుగారు ఇలా ప్రకటన చేశారు.

"జూన్ తే 28 దీని మద్రాసు ప్రభుత్వం వారు వెల్లూరులోని రాజకీయ ఖయిదీల చర్యలను గురించి, అందువల్లనే వారిని నిర్బంధములో వుంచడానికి కారణమయిందని కొన్ని ప్రకటనలు చేశారు. ఆ ప్రకటనలోని విషయాలను గురించి, అక్కడవున్న రాజకీయ ఖయిదీలందరూ ఒక వాఙ్మూలం ఇచ్చారు. తే 3-7-40 దీన వైస్రాయి "డిటెన్యూక్యాంప్" చూడ్డానికి వచ్చినప్పుడు అందకేద్దామనీ వుద్దేశించాము. కాని ఆవాడు రాజప్రతినిధి వారిని చూడకపోవడంవల్ల అందుకు అవకాశంగలుగలేదు. అప్పుడు మేము 13 గ్గురుం కలసి సంతకాలుచేసి మద్రాసు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పంపమని కోరుతూ, ఆ విజ్ఞప్తిని వెల్లూరు సెంట్రల్ జైలు సూపరింటెండెంటుకు పంపించాము. ఒకరికిమించి సంతకాలు చేయబడ్డ అర్జీలు పంపడానికి వీల్లేదని ఆ అధికారి దాన్ని త్రోసిపుచ్చాడు.

ప్రభుత్వ ప్రకటన రాజకీయ ఖయిదీలకిచ్చే అలవెన్సులో గురించిన అంశంవుంది. భోజనం గాక పయిన ఇచ్చేసొమ్ము బట్టలు, సబ్బు, పళ్ళపొడి, పుస్తకాలు కొనుక్కోడానికని నిర్ణయించబడింది. ఈ అలవెన్సు నిర్ణయానికి ఒకసమంజసమయిన పద్ధతిలేనట్లు కనిపిస్తుంది. జనాబ్ మహమ్మద్ అబ్దుల్ రహీమాన్ గారికి అయిదు రూపాయల అలవెన్సు ఇచ్చేవారు. ఆయన అత్యవసరాలలో అది ఏమూలకూ సరిపోయేదికాదు. శ్రీ చంద్రోత్ కున్హిరామన్ నాయరుగారికి నెలకు రు 2-0-0 లు అలవెన్సు ఇచ్చారు.

కొందరికి నెలకు 10. కొందరికి అయిదు రూపాయిలు అలవెన్సు ఇస్తూవున్నా, నెలాఖరువారంలో ఎవరికి కాఫీల్లోకి పంచదార వుండేదికాదు. రొట్టెల్లోకి వెన్న లేకుండానే ఉదయం కాఫీత్రాగుతూ వుండేవాళ్ళం - పాలుకూడా తగ్గించుకోవలసివచ్చేది. అందరమూ సాధారణమయిన బట్టలు ధరించేవాళ్ళం. అయినా బట్టలకు ఏమీ మిగిలేదికాదు. చాలామంది డిటెన్యూలు అలవెన్సులు కుటుంబాలకు ఇప్పించాలని కోరినా ఎవరికీ అది ఇవ్వబడలేదు.

మేమంతా పంచమాంగ సభ్యులం అన్న ఆరోపణ అసమంజసమయింది. దారిద్ర్య పరిపూర్ణమైన మా మాతృభూమి స్వతంత్రంగాను సంపన్నంగానూ వుండాలని అభిలషించడమే మేము చేసిన నేరం. కమ్యూనిస్టు పార్టీవారి చెప్పుచేతల్లో వున్నామనే విషయంకూడా నిరాధారమైనదే. జర్మన్ నిర్బంధితులకంటెకూడా అలవెన్సులోను యితర సదుపాయాల్లోనూ హీనంగా చూడబడ్డం విపరీతవిషయం.

ఎస్. వి. ఘాటేగారి ఆరోగ్య విషయమే చాలా ఆర్తృత కలిగిస్తోంది. కొంచెం కష్టపడితే ఆయాసంవచ్చి గుండెల్లో నొప్పిపుడుతూ పడిపోతుంటాడు. ఆయన్ను చికిత్సకై జనరల్ ఆస్పత్రిలో వుంచడానికిగాని, విడిచిపెట్టడానికి కాని ప్రభుత్వంవారు [illegible] పెట్టలేదు.

అఖిల భారత నానావిధ సంఘముల జాబితా

సంఘముపేరు.	అధ్యక్షు లేక కార్యదర్శుల పేర్లు.
అఖిల భారత కాంగ్రెసు మహాసంఘం	శ్రీ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్
,, కాంగ్రెసు సోషలిస్టు సంఘం	,, యూసఫ్ మెహరాలీ
,, రాడికల్ కాంగ్రెసు సంఘం	,, యం. యన్. రాయి
,, ఫార్వర్డుబ్లాకు సంఘం	,, సుభాసచంద్రబోసు
,, కిసాన్ సంఘము	,, బాబా సోహన్‌సింగ్ భాక్నా
,, కార్మిక సంఘం	,, డాక్టర్ సురేశచంద్ర దేవర్జీ
,, సంస్థానాల ప్రజా సంఘం	,, పండిత జవహరులాల్ నెహ్రూ
,, చేనేత పారిశ్రామిక సంఘం	,, కార్యంపూడి నాగేంద్రుడు
,, రైల్వే పనివారల సంఘం	,, వి. డబ్లియు. గిడ్నీ
,, నౌకా పనివారలసంఘం	,, ఆఫ్. రశాలీ
,, మహిళా మండలి	,, రాణి లక్ష్మీబాయి రాజవాడె
,, మహిళా విద్యార్థిసంఘం	,, కేశు రాయ్‌సతి
,, హిందూ మహాసంఘం	,, వి. డి. సావర్కారు
,, ముస్లింలీగ్ సంఘం	,, మహమ్మదాలీ జిన్నా
,, నిమ్నజాతుల సంఘం	,, యం. సి. రాజా
,, మోమిన్ సంఘం	,, జహీరుద్దీ అన్సారీ
,, సి. టి. జాతుల సంఘం	,, పెన్నెలకంటి రాఘవయ్య
,, అహరరు సంఘం	,, షేకుహిసాముద్దీన్ సాహేబు
,, షియా రాజకీయ సంఘం.	,, జఫార్ హుసేన్
,, పోస్టల్ R. M S. సంఘం	,, కే. సంతానం
,, అకాలీ సంఘం	,, అమృతసర్
,, విద్యార్థి సంఘం	,, రంగ్నేకర్
,, గాంధీ సేవాసంఘం	,, కిశోరిలాల్ మష్రూవాలా

మన భారతదేశములో యిన్ని సంఘాలు, యిన్ని సంస్థలు యేర్పడి ప్రభుత్వమువారి చెవులు తూట్లుపడునట్లుగా యెంతో కాలము నుంచి స్వాతంత్ర్యమని యింత గొప్ప ఆందోళనచేస్తువుంటే మన జాతీయ నాయకుల యెడలను, జాతీయ ప్రజల యెడలను ప్రభుత్వం వారు ఇంత నిర్లక్ష్యభావముగ నుండుట, మన నాయకు లనుసరించు విధానమే గొప్పకారణమని గ్రహించి యింతటనైనా యే యే సంఘాలకు యెవరెవరు నాయకత్వము వహించారో వారెల్లరు తమ తమ ఆధీనసంఘాలకు హెచ్చరిక చేసి రగినకట్టుదిట్టములతో త్వరితంగా కార్యక్రమము నిర్వహించెదరని ప్రార్థించుతూ పై తెల్పిన వివిధ సంఘముల యొక్క ఆశయములు కష్టజీవుల రాజ్యస్థాపనయె గావున దానికి పునాదియగు సంపూర్ణస్వరాజ్యము సంపాదించుటకు వివిధవర్గముల ప్రజలను వెంటనే పోరాటము సాగించుటకు సంసిద్ధులుగా చేసెదరని జాతీయనాయకులను మరియొకసారి ప్రార్థించుచున్నాను.

—కామ్రేడ్ వెంకటేశ్వర్.

ఆస్తినంతా గాడిదకే వీలువ్రాశాడు.

ప్రపంచానికెల్లా రిచ్చె ఆనే టెక్సాస్‌లోని గాడిద అపారమయిన ఐశ్వర్యంతో తులతూగుతోంది. ఆగాడిద ఆస్తి ఏడు లక్షల డాలర్లు, దాని యజమాని జేక్ హారిసన్. అతనికి టెక్సాస్‌లో చాలా పెద్ద "రాంచీ" వుండి అతనికి యెన్నో పశువులు వున్నాయి. అతని యౌవనదశలోనే భార్య చనిపోయింది. అప్పట్నుంచి అతను మళ్లీ పెళ్లి చేసుకోలేదు. ఎప్పుడూ యీ గాడిదే అతనికి స్నేహం. అతనిభావాలన్నీ తెలుసుకునేదట ఆ జంతువు. కొన్ని నాళ్లక్రితం జేక్ హారిసన్ చనిపోయాడు. దేశంలో దూర స్థలాలనుంచి బంధువులందరూ తమకు మరణశాసనంలో యేమయినా రాయకుండా వుంటాడా అనివచ్చారు. కానిపాపం తనఆస్తి అంతా ఆలక్స్ అన్న గాడిదకే రాశాడనివిని వెళ్లిపోయారు. ఆ మరణశాసనాన్ని యెంగెయ్యాలో యే వకీలుకూ బోధపడటంలేదు. ఇప్పటికీ అతని యాసదాస్తికి ఆగాడిదయే కర్త.

—'ప్రజాబంధు'నుండి.

పంజాబు వలంటీర్లకు పండిటు హితవు

కాంగ్రెసు వర్కింగు కమిటీవారు నిర్ణయానికి రాకముందు, వలంటీరు సంస్థల నిషేధింపు ప్రభుత్వపు టుత్తర్వును బహిరంగంగా ధిక్కరించవద్దని ఆర్. యస్. పండిట్ గారు పంజాబు స్వయం సేవక బృందానికి సలహా యిచ్చినారు.

క్లిస్టరు మరణము

అమెరికాలో సుప్రసిద్ధ మోటారుకంపెనీలు గల్గిన వాల్టరు క్లిస్టరుగారు ఆగష్టు 18 వ తేదీన మరణించినారు.



ఇందిరావారి 'ఇల్లాలు'లో — ఇందిర- శ్రీ కాంచనమాల

అడుగడుగునకూ సహజాభినయం

విశ్వమోహినిలో భావప్రకటనకు ప్రాధాన్యతవుందని చూస్తారు. నిత్యజీవనములోని చిత్రవిచిత్ర సంఘటనలు హృదయాన్ని ఆకర్షించే విధంగా నటీనటులు అభినయించారని మీరే అంగీకరిస్తారు. విశ్వమోహినిలో ఒక విశిష్టతా, ప్రత్యేకతా వుందని మీరే ఒప్పుకుంటారు—



తారాగణం:

లలిత-
వై. వి. రావు
నాగయ్య
రాజరత్నం
దొరస్వామి
రంగస్వామి
కాశీచెంచు
నటేశయ్య

For Booking:

SRI JAGADISH FILMS.

11, Ormes Road, Kilpauk, Madras.

చందాదారులకు:

తమవిలాసం మారినప్పుడు వెంటనే తెలుపవలెను. లేకున్న సక్రమంగా చేరవు.

పత్రికలు మేము మామూలుగా శుక్రవారమే పోస్టుచేస్తున్నాము. సక్రమంగా చేరనివారు ప్రక్క పోస్టుమాస్టరుకు తెలుపుతూ, మాకు న్నూ వ్రాయవలెను.

వి. పి. లు వాపసుకాబడిన వెంటనే పత్రిక నిలుపబడును. కావున వి. పి. రాబడిన వెంటనే చందా చెల్లించి తీసుకొన ప్రార్థన.

—మేనేజరు.

★

పెండ్లికట్నములు:

నెల్లూరు రు 5 లు.

నెల్లూరు నవాబుపేట వాస్తవ్యులు శ్రీ కంచి గోపాలనాయకరుగారి సోదరి చి॥ సౌ॥ శాంతమ్మకును, పత్తేఖాన్ పేట కాపురస్థుడు కీ॥ శే॥ మల్లెబోయిన వీరాస్వామిగారి కొమారుడు చి॥ వెంకయ్యకును 21 తేదిన నెల్లూరులో వరుని గృహమున వివాహం జరిగినది. ఈ శుభసందర్భమున కంచి గోపాల నాయకర్ గారు జమీన్ రైతు పత్రికకు రు 5 లు నొసగిరి.

★

నెల్లూరు రు 5 లు.

నెల్లూరువాస్తవ్యులు శ్రీ కాటంరెడ్డి రామచంద్రారెడ్డిగారి కొమార్తె చి॥ సౌ॥ శ్రీదేవమ్మను, చెంగల్పట్టుజిల్లా, మణ్ణూరు వాస్తవ్యులు శ్రీ యం. బాలకృష్ణారెడ్డిగారి కొమారుడు చి॥ రామలింగారెడ్డి బి. ఏ. కు యిచ్చి నెల్లూరులో తే 22 దిన స్వాధీన వసతిగృహమందు జరిపిన వివాహ సందర్భమున శ్రీ కాటంరెడ్డి రామచంద్రారెడ్డిగారు జమీన్ రైతు పత్రికకు రు 5 లు కట్నము నొసగిరి.

పై కట్నముల నొసగిన దాతల కెంతయు కృతజ్ఞులము. వధూవరులకు చిరాయురారోగ్యములు భగవంతుడు ప్రసాదించుగాక.

—పత్రికాధికారి.

జమీన్ రైతు

23-8-1940

విద్యార్థి సంఘాలు

దేశంలో రాజకీయచైతన్యం వ్యాపించినదిగోలది, సాహిత్యలోకంలోనూ, విద్యార్థి ప్రపంచంలోనూ సంచలనం కల్గింది. పాతపోకడలవదలి నూతన మార్గములను ఈ ఉద్యమాలు అన్వేషిస్తున్నవి. భారత విజ్ఞాన వికాసానికి అది శుభసూచకమైన సంఘటనం.

ఇదివరకు విద్యార్థి ఉద్యమమేగాని ఇప్పటివలె సంఘాలు లేవు. కార్మిక కర్షక లోకంలో సంఘటన యొక్క అవశ్యకత గుర్తింపబడినది. చైతన్యవంతమైన ఆ ఉద్యమ ప్రభావం విద్యార్థి ఉద్యమంపైకి ప్రసరించినది. 'సంఘీభావమే బలము' అనే సూత్రమును గుర్తించి పూనుకొనక, తదనుగుణ్యంగా కార్యదీక్షకు పూనుకొనుచున్న విద్యార్థి సోదరులకు మా హృదయపూర్వక అభినందనాలు.

నెల్లూరుజిల్లా విద్యార్థిమహాసభాధ్యక్షులైన శ్రీ క్రిష్ణాగారిచ్చిన హితవునే మరొకసారి విద్యార్థుల గమనంలోకి తెస్తున్నాము. మానవసమాజంలో తానొక సభ్యుడని విద్యార్థి మరువకూడదు. 'యూనివర్సిటీ' (విశ్వవిద్యాలయం) వెలుపల 'యూనివర్సు' (విశాలవిశ్వం) వున్నదని విద్యార్థులు గమనింతురుగాక!

ఘాలి నారాయణరావు గారికి సన్మానము.

నెల్లూరు వి. ఏ. యం. హైస్కూలు సహోపాధ్యాయుడుగ నుండిన శ్రీ ఘాలి నారాయణరావుగారు గుంటూరు హిందూ హైస్కూలు హెడ్మాష్టరుగ నియమింపబడి, వారు నెల్లూరును వదలిపోవు సందర్భమున, వారు ఉపాధ్యాయులుగనుండిన మూలపేట సరస్వతి సమాజంవారు తే 17 దిన అల్పాహార విందొసంగిరి. సన్మానసభ సమాజ భవనంలో యం. యస్. రాఘవన్ గారధ్యక్షతన జరిగినది. రాఘవన్ గారు నారాయణరావుగారి సుగుణములను విశేషంగా పొగిడిరి. సమాజము తరపున ఫేర్‌వెల్ అడ్రసు సమర్పింపబడినది. మిత్రులచే రచింపబడిన అభినందన పద్యములు చదువబడినవి. సమాజ అధ్యక్షులు శ్రీ రా॥ సా॥ ఏ. గోవిందరెడ్డిగారు నారాయణరావుగారిని మిక్కిలి ప్రశంసిస్తూ మాట్లాడిరి. సభాపంగరం నారాయణరావుగారు తనకు గావింపబడిన అఖండ సన్మానమునకు జవాబిచ్చిరి.

—ఒకవిలేకరి.

ముఖ్య వార్తలు

మద్రాసు శాసనసభ్యుల మీటింగు.

మద్రాసు శాసనసభా కాంగ్రెసుపార్టీ సభ్యుల సమావేశం ఈనెల 25 తేది మద్రాసు త్యాగరాయనగరులో హిందీ ప్రచారక సమితి భవనమునందు జరుగును.

వార్ధాలో జరిగిన కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశానంతరం యిది జరుగడం వల్లను, ఇతర పార్టీ శాసన సభ్యులనుగూడా ఆ సమావేశానికి పిలుస్తున్నందువలను, కాంగ్రెసువారి మంత్రిపదవీ స్వీకారం యాలోచన జరుగుతుగాన. శాసనసభ్యులు, సీక్రెసుగూడా రాజీనామా యివ్వడాన్ని గూర్చి ఆలోచిస్తారా? అని ఎందుకు ఊహించ గూడదు?

జిల్లాబోర్డులు.

బళ్లారి, విశాఖ, ఉ॥ ఆర్కాడు, చెంగల్పట్టు తిరుచునాపల్లి, మధుర, సత్తెనకన్నడం, నీలగిరి, ఈ 8 బోర్డులు అక్టోబరు ఆఖరుతో టరం అయిపోతున్నది గాన తిరుగా 1 సం॥ పొడిగింనారు.

మున్సిపాల్టీలు.

ఆర్కాట్ పాలకొల్లు, నంద్యాల, అనంతపూరు, మధుర, తిరుచినాపల్లి, మున్సిపల్ ఎన్నికలు గూడా 1 సం॥ వాయిదా వేసిరి. యుద్ధంవల్ల ఖర్చులు తగ్గించడానికే యీవాయిదా.

పంచాయతీ ఎన్నికలు.

పైజిల్లాలలో 2200 పంచాయతీల ఎన్నికల కాలం పొడిగించారు. దీనికి యుద్ధకారణమే గాదు పంచాయతీ చట్టసవరణగూడా కారణమే నన్నారు.

★

ఋణచట్టం.

వ్యవసాయభూమి తనఖా (ఆయకం) పెట్టుకొన్నవాడుగూడ వ్యవసాయదారుడే కావున అతనికిగూడా ఋణచట్టం వర్తిస్తుందని మద్రాసు హైకోర్టువారు తీర్పుయిచ్చారు.

★

దున్నపోతు చావలేదు పెండ్లికొడుకే చచ్చాడు.

క్రోల్బ్రానులో ఒక తెగవారు వివాహాదులలో పెండ్లికొడుకు బల్పపర్యం చేసిచూపాడట. ఒక పెండ్లి సన్నాహ సందర్భంలో ఒక బలమైన దున్నపోతును స్తంభానికి కట్టాగా ఒక త్రేటుతో చంపాలె. వధువు తక్కిన బంధువుల సమక్షంలో కొట్టాడు. గురితప్పింది. గాయమైందేగాని దున్నపోతు చావలేదు. కట్టుతెంపుకొని పెండ్లికొడుకుని పొడిచి చంపింది. పాపం! పెండ్లికి బదులు పెద్దపెండ్లి అయింది.

—

నెహ్రూ గర్జన

సంయుక్తరాష్ట్ర కాంగ్రెసుకమిటీ అధ్యక్షులైన క్రిష్ణదత్త పలివాలుగారు ఆగష్టు 20 న తేదిన ఇండియా రక్షణచట్టంక్రింద అరెస్టుచేయబడినాడు.

ఆవార్త విని నెహ్రూపండితుడు ఆగ్రహపరుడై వర్ధానుంచి ఒకగంభీర ప్రకటన గావించినాడు. ప్రభుత్వ వైఖరిని ఖండించి, త్వరలో జైలులో నున్న సోదరులను తానూ కలుసుకునే సమయం వస్తున్నదని నెహ్రూజీ ప్రకటించినాడు.

—

నెల్లూరు ముచ్చట్లు

—విమర్శకుడు

ఇర్రిగేషన్ బోర్డు

నెల్లూరు ఇర్రిగేషన్ అడ్వయిజరీబోర్డును, ఆ బోర్డు సభ్యుడైన కావటూరు లింగారెడ్డిగారు ఈక్రింది తీర్మానంపంపారట.

"లస్కారులను పారుదల నీటిమీద కఠినమగు తనిఖీయుంచి సక్రమంగా నీరుపారించవలసి యున్నది. పి. డబ్ల్యు. డిపార్టుమెంటు అధికారులు వీరిని ప్రస్తుతము ప్రైవేటు పనులకు వినియోగించు కొనుటవలన రైతులకు నీటి పంపకము సక్రమంగా జరుగుటలేదు. కాబట్టి ఎంతటి అవశ్యకమైనట్టియు, అనివార్యమైనట్టియు, పనికైనను, పి. డబ్ల్యు డి. అధికారులు స్వంతపనులకు వీరిని వినియోగించ కూడదు"

ఈతీర్మానాన్నిబట్టి నావ్యాఖ్యలేకనే అధికారులు లస్కారులను స్వంతపనులకు వినియోగిస్తూ పబ్లికుడ్యూటీని ఉదాసీనం చేస్తున్నారు. అనే అర్థంస్ఫురిస్తున్నదా?

★

కోవూరు సబ్ రిజిస్ట్రార్.

ఇనమడుగువారు చెప్పేదియునుంతా విన్నాము. ఎందుకినవసరగల్భా లేసిదీస్తారు? సరుకు బాటు తేనునందును!

★

ఒకసంశయం.

ప్రభుత్వ నౌకరులు సర్టిఫికేట్లనిరుత్తరం పల్లిలే ప్రపంచంమీద D. M. O. లకుగాని, వారి ఆఫీసు గుమాస్తాలకుగాని, కట్నాలు చెల్లించవలసిన అవసరం ఉందా? అని ఒక సంశయగ్రస్తుడు అడుగుతున్నాడు.

ఇతను ఎందుకడుగు తున్నాడోగాని, ఈ లాంటి పద్ధతిని చట్టంవస్తుకోరునీ, ఈ బాపులు పబ్లికు లంచంక్రిందకు వస్తవనీ మాయభిప్రాయం. ఇలాంటిదే లోకంలోనున్న ఉంటే ఈ ప్రశ్నకుడు సైటపెడితే పబ్లిక్కు ఉపకారం చేసిన వాడౌతాడనీగూడ మాసలహా.

దొంగతనమా - దొరతనమా?

నెల్లూరు పెన్నానది రైల్వేబ్రిడ్జిమీద ఏటికి నీరువచ్చినప్పుడు మనిషికి 1 కి 0-1-0 వసూలుచేసి వందలకొలది జనాన్ని వదులుతున్నారు. ఇది ప్రయాణీకులకు తాత్కాలిక లాభమైనా చాలా అపాయకరమైనది. దీన్ని మేమేగాదు ఎవ్వరూ చూచి సహించరు.

ఇది రైల్వే పై అధికారులకు తెలిసి జరిగేదో! కాదో! మాకు తెలియదు.

పోలీసువారైనా యీదఫా నీళ్లువచ్చినపుడు యీలాంటి అపాయకర ప్రయాణాన్ని అరికట్టగలరని మా ఆశయం.

ఆందోళనజేసి ఏటికి నీరువచ్చినప్పుడు వెంటనే లోకల్ ట్రెయిన్ వేసే ఏర్పాటు చేయడం చాలా అవసరం.

★

మల్లాం తాలూకా ఆఫీసు.

వెంకటగిరి సంస్థానం మల్లాం తాలూకాఆఫీసును యిదివరకు కొంతకాలం నెల్లిపూడికి మార్చారు, తిరుగా మల్లాంలోనే తెరిచారు. ఈ దఫా మళ్ళీ తే 19 దీ వివాదా నాయుడుపేటకు మార్చారు. కారణం జ్వరాలట. ఉద్యోగులకు జ్వరాలైతే రైతులకో? హెచ్చుకిస్తులు, కోర్టుఖర్చులు, లంచాలు, దరిద్రం, జ్వరాలు, ఇన్ని బాధిస్తున్ననే!

తాలూకాఆఫీసు ఇరవై, ఇరవైరెండు మైళ్లు దూరంగా పోవడంవల్ల ఉద్యోగులబాధ కొంత దూరమైందని ఒకసంతోషం, ఏదైనా పనుంటే ఇరవైఅయిదు మైళ్లు వచ్చిపోవాలె. అవేదనను మిశ్రితంగా ఉన్నది.

అయితే ప్రభుత్వానికి, జిల్లాబోర్డుకు, మనవి ఒకటే మల్లాంతాలూకా ప్రాంతమంతా మలేరియాజ్వరం, ఆమీందారీభూతం యిదిరెండూ పీడిపిస్తున్నవి. వీటికి రెమిడీ ఆలోచించమని మా ప్రార్థన.

సి ని మా - - -

వై. వి. రావుగారి వ్యాసాలు!

సినిమా ప్రపంచంలో నేడు అనుభవజ్ఞుల ఉపదేశాలు. అభిప్రాయాలు, ఎన్నో ప్రకటింపబడుతున్నవి. కాని ఈ వ్యవసాయంలో మిక్కిలి కృషిచేసిన వై. వి. రావుగారి వాక్యాలెక్కడా అవుపించడంలేదు. అదే పాఠకులడిగే ప్రశ్న.

అందుకనే "మన ప్రొడ్యూసర్లు- మన డైరెక్టరులు- మన ఆక్టరులు- మన ఆడియన్సు- మన ప్రెస్సు" అనే వై.వి. రావుగారి నాలుగు వ్యాసాలు "భారద్వాజని" పేరుతో నవశక్తి జమీన్ రైతులో ప్రకటింపబడి యున్నవి. అవి నేటి అభిరుచికి అవసరమగుటచే వాటిని తిరుగా వచ్చే వారంనుండి వరుసగా ప్రకటిస్తామని పాఠకాళికి నివేదిస్తున్నాము.

—(జ. రై. సం.)

★

డైరెక్టర్ల బిరుదము:

మరొక సాహసకార్యానికికూడా పూనుకుంటున్నాము. మన తెలుగు డైరెక్టర్లకు "బిరుదులు" అనే తోకలుకూడా తగిలిస్తున్నాం. హైకోర్టు వకీళ్ల గౌన్లమాదిరి. వాటిని వ్యక్తిద్వేషాల క్రింద జమగట్టక వారివారికృషికి తగిన పారితోషికాలని ఒకమాటు నవ్వుకుంటే మేం ధన్యులము.

ఈ బిరుదాలు వై. వి. రావుగారి నాలుగు వ్యాసాలు ప్రకటించిన మరు సంచికలో చూడండి!

—(జ. రై. సం.)

★

మంచిమాటలు

చక్రం:

శివరామయ్య పోర్షన్సు ఆక్టుచేయించి తక్కిన భాగాలన్నీ రిటేక్, రీఎడిట్ చేసి సెప్టంబరు ప్రథమవారంలో మార్కెట్‌లో విసిరిపారవేస్తున్నారు హెచ్. యం. రెడ్డిగారి ఆశీర్వాదంతో, హెచ్. వి. బాబుగారి అమృతహస్తంతో-

ఇక వసీజ్!!! దీని కెవరు కర్తలు?

★

ఇల్లాలు:

ఒకమాటఅడుగుతాను!! కాంచనమాల ధర బడ్డ తర్వాత ఆమె ఆక్టుచేసిన చిత్రాల్లో ఏది డబ్బుదిన్నదో చెప్పమనండి! అంతే!!!

★

మీరా:

ఈమె రూపసంపద, ప్రేమోన్నత్యము గాన్ల రసంవు మధురమయగానము, ఊహా సాధ్యములోనే చిత్రించాడు కవి యున్నాళ్లు, నేడో దార్శనుడు ఊహామాత్రంలోగా ప్రత్యక్ష దర్శనీయంగాజేసి ఆంధ్ర రసికమ్మన్యుల కలలూరించబోతున్నాడు.

"అరుపై బెల్లమునవ్రాసే నాకినట్లు" గాదు.

"అరుపై బెల్లమురాచి నాకినట్లు"

★

విశ్వమోహిని

విశ్వమోహిని అంటే భువనమోహిని అన్నమాట. అంతేనా?

ఈ విశ్వమోహిని ధనవాహినిలో ఈదులాడుతుందని జ్యోతిషులమాట.

అంటే ఉత్త మోత్తమంగా ఉంటుందనేగా! చాలు!!

మందసానిధి

సర్దారు మార్పు పద్మనాభం నాయకత్వమున మందసా రక్షణయాత్ర

మందసాకాల్పుల తలమకుంటే శరీరము జల్లరిస్తుంది. 42 మంది నిరుపేద రైతులపై కూని రొమ్ము మున్నగు నేరాలు మోపి, కేసు విజయనగరము కోర్టువారిచే ప్రథమవిచారణ చేయబడి, జిల్లాజడ్జికోర్టుకు పంపబడుట యెల్లరకు తెలిసియే యుండును. ముద్దాయిల భావిజీవితమంతా కేసు తీర్పుమీద ఆధారపడియున్నది. ముద్దాయిలు నిరుపేదలు, నిస్సహాయులు, అద్భుతమైన శౌర్య సాహసాలు కార్యదీక్ష ప్రదర్శించే మనకళ్యాంబాబు నిర్బంధవాసానికి గురియైన నెలరోజులలో దూరదృష్టవశాత్తు అస్తమించారు. అన్నివిధాల అండగానుండే ఆంధ్రరైతునాయకులు కామ్రేడ్ గౌతు లచ్చన్నగారు నిర్బంధింపబడ్డారు. ఇట్టి పరిస్థితులలో మందసాకేసు ముద్దాయిలకు రక్షణలేదా?

మందసాకేసు వాయిదా వచ్చేనెల తే 2 దీని ఎంతడబ్బు వసూలైనా కోర్టుఖర్చులకు చాల సందేహముగానున్నది. కాల్పులు జరిగినదాదిగా జిల్లా కాంగ్రెసు రైతుసంఘాల ప్రచారాలకు రాష్ట్ర కాంగ్రెసు రైతునాయకుల విచారణలకు ప్రకటనలు పోష్టు మున్నగువాటిక్రిందను విజయనగరం కోర్టు విచారణలకు జామీనువిడుదలఖర్చు యిప్పటికి షుమారు 2 వేలరూపాయలు ఖర్చుఅయినది జిల్లాజడ్జికోర్టు విచారణలకు కనీసము 3 వేలరూపాయిలు కావలసియున్నది. విజయనగరం, విశాఖపట్నం ప్లీడరులేకాక, మదరాసునుండి ప్రఖ్యాతలాయరును రప్పించుటకు నిర్ణయించడ మయినది. ఈకేసు జయప్రదముగా నడిపించక పోయినచో మందసా రైతుల పరిస్థితి శోకమందేవిధముగా నుండునో వివరించవనసరములేదు

గాన రైతుసోదరులారా! మందసాకేసురక్షణభారమంతా మీ పైనున్నది. మందసానిధి వసూళ్ళకై సర్దార్ మార్పు పద్మనాభంగారి నాయకత్వమున రైతురక్షణయాత్ర సాగించుటకు నిర్ణయించడమయినది. ఇక వ్యవధిలేదు. పెంటలనే గ్రామగ్రామాల ప్రతివారినుండి విరివిగా విరాళములు వసూలుచేసి యుంచవలెను. కార్యక్రమం ప్రకారము వస్తున్న యాత్రికులను మంగళవాయిద్యములతో స్త్రీలు, పురుషులు ఎదురేగి వీరకున్నమ్మ పురవీరుల నొసట వీరకుంకుమముదిద్ది. సగౌరవముగా సత్కరించి, జయప్రదముగా సభలుజరిపి, వాయిదాలువేయకుండా విరాళములు చెల్లించి రసీదులు పుచ్చుకొన వలసినదనిప్రార్థన.

దుక్కా సూర్యనారాయణ రెడ్డి

అధ్యక్షులు. ఉ॥ విశాఖజిల్లా రైతుసంఘం.

తర్వాతి వైస్రాయి ఎవరు?

మూడుపేర్లున్నవి. సర్ శామ్యుయలు హోరు, సర్ రోజరులమ్లి, డివానుక్లైరు రోరగార్లు మొదటివారు స్పెయినులో ప్రాంకోను సంతృప్తిపరిచే ప్రయత్నంలో వున్నారు. రెండవవారు ప్రస్తుతం బొంబాయి గవర్నరుగా వున్నారు. చాలా చట్టసమ్మతంగా పాధ్యమైనంత ప్రజాస్వామ్య వ్యావహారికంగా ప్రవర్తించినవాడు. కాంగ్రెసు కేబినేటు మీటింగులకు అధ్యక్షతవహించడం శ్వేచ్ఛగామానుకున్న గవర్నరితడే. వ్యక్తి చాలాసౌమ్యుడని ఈయనగారికి ఒక ప్రతిష్ఠవున్నది. డివానుక్లైరు రోరగారు ఇండియా కార్యాలయంలో ప్రస్తుతం సహాయకార్యదర్శిగా వుంటున్నారు. ఇదివరలో వీరు డొమినియను కార్యాలయంలో ఇదే వుద్యోగంచేశారు.

లమ్లి, డివానుక్లైరు గార్లలో ఒకరికే చాన్సు వుండవచ్చునట. ఎందుకంటే రాజకీయంగా చర్చిలు గారికి హోరుగారికి గిట్టనుగనక హోరుగారికి చాన్సులేదంటారు. కాని మా ప్రశ్న ఏమంటే ఇండియా రాజకీయాల్లో ఇద్దరికీ ఒకే పతం కావాలని.

యూరపు రాజకీయాల్లో హోముగారికి ప్రతిష్ఠ నశించింది. జవాబ్దారీగల పదవిఆయనగారికి వ్వకూడదని పలుకుబడిగల ఆంగ్ల ప్రజానాయకులు ఆందోళన ఈమధ్యనే సాగించినసంగతి లోకవిదితమే, అందువల్ల ఇండియాకు ఆయన్ను తోసివేస్తే పోతుందేమోకి

అదీకూడ అంత సులభంగా కన్పించడంలేదు. ఎందుకంటారా? అక్కడ ప్రతిష్ఠలేనివారిని, ఇక్కడకు పంపుతే, ఇంత పెద్ద దేశంలో ఇక్కడున్న చిక్కుసమస్యల పరిస్థితుల్లో బాగుండదేమోనే అనికూడ బ్రిటిషు ప్రభుత్వంఆలోచించవచ్చు.

ఇంతకీ వైటుహాలులో వుండేది వ్యాస్. వైస్రాయి ఎవరైతేనేం? అయితే యుద్ధసమయం గనక వైటుహాలుకు వైస్రాయికి వార్తలందక పోతే స్వతంత్రంగా మెలకువతో కార్యాన్ని నిర్వహించే వ్యక్తి వైస్రాయిగావుంటే బాగుంటుందని గాబోలు బ్రిటిషుప్రభుత్వం ఆలోచిస్తున్నది. అవును అదీ ఒహూటే.

కూతురి హత్య

లాహోరులో పదహారేండ్లయావనవతి ఒకర్తె అపూరిలో ఒకయువకునితో రహస్య ప్రేమను నడుపు చుండినందులకు ఆఅమ్మాయిని తండ్రీ, అన్నా కలిసి గొంతుకు నుద్దవేసి సెల్లైల్ వదిలో పారవేశారు. పోలీసు విచారణ జరుగుతూవుంది.

వి. వెంకటసుబ్బయ్య & సన్సు

బుక్ సెల్లర్సు.

బజారు :: నెల్లూరు.

అన్నివిధాలైన స్కూలుపుస్తకాలు, ఆంధ్ర, సంస్కృత, పద్య, గద్యకావ్యాలు, నాటకాలు, నవలలు, ఖండకావ్యాలు- అన్నివిధాలైన స్టేషనరీ సామానులు- ప్రింటింగుకు పని కివచ్చే 9, 12, 14 పౌనుల రఫ్, గ్లేజు, కాకితాలు-

ఇంకా - ఇంకా - మీకేంగావలసియున్నా మావద్ద సిద్ధం

సీలు ఆన్సర్ వచ్చేవారం

నవజీవన్ ప్రైజు పజిల్సు పోటీలలో పాల్గొన్నవారికి ఒక శుభవార్త.

ఆ పోటీ తాలూకు సీలు ఆన్సరు వచ్చేవారం ప్రకటింపబడును. పాల్గొన్నవారు వీక్షించుకుందురు గాక:

—మేనేజరు.

నెల్లూరుజిల్లా రాజకీయ మహాసభ

నెల్లూరుజిల్లా రాజకీయమహాసభ ఈ సెప్టెంబరు నెల తే 1 ది ఆదివారం నెల్లూరు పురమున జరుగును. ఆనేక వత్సరములు డిటెన్యూగా విచారణలేకయే కారాగార నిర్బంధమున లోనయి విముక్తిచెంది, నేడు బెంగాలు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులుగానున్న సురేంద్రమోహన్ ఘోషు గారు అధ్యక్షతవహించ నంగీకరించిరి.

కాన ఎల్లరు శ్రద్ధవహించి ఆహ్వాన సంఘమున చేరి, తోడ్పడకోరదను. ఆహ్వాన సంఘసమావేశము యీ నెల తే 28 ది సాయంకాలము 5 గంటలకు జిల్లాకాంగ్రెసు కార్యాలయమున జరుగును.

ప్రతినిదులు:

కాంగ్రెసు సభ్యులుగా నుండువారు మాత్రమే ప్రతినిధులుగానుండ వచ్చులు. ప్రతిగ్రామమునకు 3 గ్గురు తప్పకుండా ప్రతినిధుల నెన్నుకొని పంపవచ్చును. తాలూకా సంఘములు దీనిని సక్రమముగా జరిపింప కోరదము.

విషయనిర్ణయసభ:-జిల్లా మహాసభకు జిల్లా కాంగ్రెసు సంఘ సభ్యులెల్లరును విషయనిర్ణయ సభ్యులుగా పరిగణింప బడుదురు. యీ విషయ నిర్ణయసభా సమావేశము ఈ నెల తే 31 ది సాయంకాలము 5 గంటలకు నెల్లూరులో జిల్లా కాంగ్రెసు కార్యాలయమున జరుగును. తీర్మానములు ముందుగా జిల్లాకాంగ్రెసు కార్యదర్శుల కందజేయ కోరదము. జిల్లాసభ్యులు దీనినే నోటీసుగా గమనింప కోరదము.

ప్రతినిధులు:

బసలు రాజాగారి కళాశాలయందు యేర్పరుపబడివవి. భోజనవసతులు ఉచితము.

ప్రతినిధి రుసుము రు 0—8—0 లు.

నాయకుల రాక:

యీ మహాసభకు శ్రీమాన్ సి. రాజగోపాలచార్యులు, ప్రకాశంపంతులు, సాంబమూర్తి, కళా వెంకటరావు, నాస్తరు కిట్టమంచి మున్నగు నాయకులు ఆహ్వానింపబడిరి.

మన జిల్లావాసులెల్లరు యీ సమావేశమునకు విచ్చేసి అన్నివిధముల తోడ్పడి సభా కార్యక్రమము జయప్రదముగా నెరవేర్పకోరదము.

ను. బలరామిరెడ్డి

ను. హనుమంతరావు

గం. హనుమారెడ్డి

జిల్లాసంఘ కార్యదర్శులు.

రూపాయినోటు.

హడపోయినట్టిగాని, అసగ్రముగా చినిగినట్టిగాని, రూపాయనోట్లు రిజర్వు బ్యాంకులలో పూర్తివిలువ పొందుతాయి. అని ఇండియా ప్రభుత్వమువారు తీర్మానం చేశారు.

రైతుసంఘాలు చేయవలసినపని

మర్రెడ్డి గురవారెడ్డి

ఈ సంవత్సరం జరిగే రైతు రక్షణయాత్రల సందర్భంలో ప్రభుత్వానికి రయితులు సమర్పించే మెమొరాండంలో మాగాని రయితులకు సంబంధించినంతవరకు యీదిగువ వాంశాలను చేర్చి వీటిని గురించి తగిన ప్రబోధం రయితుల్లో కలుగజేసి యాత్రలుజరిగే ప్రతిచోట ప్రభుత్వానికి తెలియ జెయ్యాలని విధిగ రయితు సంఘాలను, రయితు సేవకులను కోరుచున్నాను. నేనుసూచించే యిబ్బందులు యెల్లప్పుడు మన రయితులు అనుభవించుచున్నవే.

బోదె కాల్వలు.

(1) బోదె కాల్వలను ప్రతి సంవత్సరం పి. డబ్లియు. డి వారు వారి స్వంతఖర్చుతో మరమ్మతు చేయించాలి. నీరువచ్చే క్రొత్తదినాలలో వండ్రుతో కూడుకొనిన నీరు వచ్చుటచే బోదె కాల్వలు మెరక వేసి, నీరు యేమాత్రము పారుదలకాదు. అందువలన రైతులు ప్రతిసంవత్సరం నీరు వచ్చేముందర ఆ మెరకను వారి స్వంతఖర్చులతో తీసివేయించుకుంటారు. ఈపని రయితులు కాకుండ పి. డబ్లియు డిపార్టుమెంటువారి ఖర్చులతో చెయ్యాలి.

నజరానాలు.

(2) నజరానాలు పూర్తిగా రద్దుచెయ్యాలి. ఇదివరకు యివ్వవలసియున్న రయితులు నజరానా చెల్లించివుంటే ఆమొత్తాన్ని తిరిగి రయితులకు వాపసు యివ్వాలి.

ఆయకట్టులో చేరనిభూములు.

(3) కొన్నిచోట్ల నలువైపుల మాగాని కావటం చేత, మధ్యకొన్ని మెరకభూములు వున్నప్పటికి, మట్టునీరు వుండటంచేత మెట్టపైరు యేమి పండదు. అందువల్ల సహజంగా ఆమెట్ట ప్రదేశాన్ని కూడా మాగానిగ మార్చుతారు. అది ఆయకట్టులో చేర్చక P. W D. అధికారులు రయితులను చాల యిబ్బంది పెట్టుతారు. కాకుండ శిస్తు మామూలుదానికంటె కొన్నిచోట్ల అధికంగా విధించుతారు. ఈ రెట్టమొత్తం మాపే ట్లయితే యకరాకు 60, 70 రూపాయిలదాక వుంటుంది. క్రొత్తసాగు కావటంచేత అంత ఎక్కువ ఫలించినా ఎకరాకు 30 రూపాయిలకంటె ఎక్కువ కరాబడివుండదు. ఈపరిశీలనాన్ని గమనించి మెట్టగానే అట్టే పెట్టుట్లయితే మాగానిగ వుండటం తప్పితే రయితుమాత్రం ఫలితాన్ని అనుభవించలేడు. ఇది సాధారణంగా చాల ప్రదేశాలలో జరుగుతున్న విషయం. పైగా మగకొన్ని పరిస్థితులలో వున్నప్పుడు వెంటనే ఇల్లపుపాలను P.W.D. వారు అనుమతి ఇవ్వాలి. ఆయకట్టులో చేరకుండా సాగుచేసినప్పటికి మామూలు శిస్తుకంటె, ఎలాంటి అధికపు మొత్తాన్ని రైతుల వద్దనుండి వసూలు చెయ్యకూడదు.

తూములు

(4) చిన్నతూములు ఏర్పాటుచేసి ఆతూము క్రింద ఎక్కువ పొలాన్ని ఆయకట్టులో చేరుస్తారు. ఇక ఆ తూముపొలం అంతా (ఆతూము క్రింద ఆయకట్టుతో చేరినపొలం) సాగు అయ్యేట్టుగా పెద్దది చెయ్యాలంటే లంచాలతో కూడుకొని వుంటుంది. ఎక్సిక్యూటివు ఇంజనీరు దగ్గర వుద్యోగులందరికి ముట్టచెప్పాలి. అప్పటికికూడా పని అవుతుందని గ్యారంటీలేదు. దిగువ ఆఫీసర్లు లేకుండ ఎక్సిక్యూటివు ఇంజనీరే స్వయముగా వచ్చి పరీక్షించి దానికి తగిన యేర్పాటు చెయ్యాలి. (యీలా అయితే లంచగొండితనం కొంతతగ్గుతుందని నా వుద్దేశ్యం)

—'ప్రజాబంధు'నుండి.

26 సెప్టెంబరు

నవ్యకళా

మీరాబాయి విడుదల

ఆంధ్రచలనచిత్రచరిత్రలో ఈ తేది మరువరానిది.

మీరా మధురమయ గానం — రాజగురు అసమాన అభినయ చాతుర్యం — వంది 'కేశ్వరుని' హాస్యరసపోషణ— బృందావన ప్రకృతి రామణీయకత — యమున విహారసౌందర్యం — కపాలీనృత్యశోభ—

మీరాబాయిని మహత్తర చిత్రంగా తయారుచేసాయి — మిమ్ముల ఆనందపెట్టి, మీకొక సందేశానిచ్చి, కృష్ణభగవానుని దర్శనభాగ్యం కల్గించి శాశ్వత సౌఖ్యాన్ని సమకూరుస్తవి—



డైరెక్షన్ - మ్యూజిక్ డైరెక్షన్

భీమవరపు నరసింహారావు.

For Territorial rights apply to the producers:—
Navyakala Films Ltd.,
1, Bishop waller Avenue,
Mylapore, Madras.

Distributors:
Sri Sita Rama Pictures,
Gandhi Nagar, Bezwada.

రైతుబిడ్డ

—ఇందిరాబాయి విహార్ణి—

రైతుబిడ్డఫిల్ము 3 వ సారి చూడగలిగితిని ఫిల్ము విడుదలయైనతోడనే విమర్శించడం కష్టం. ఎందుకంటే ఈ అడ్వర్‌టైజ్‌మెంట్ దడబడల్లోను హడావిడిలోను సైకలాజికల్ గా విమర్శనా దృష్టికాస్త మందమైయుంటుంది. అందువల్లనే ఫిల్ము రిలీజ్ అయిన కొన్ని నెలలకు వాస్తవ పరిస్థితులలో పరిశీలించి దానియొక్క నిజమైన సత్తా (Intrinsic value) తెలుసుకోనేదానికి అవకాశంవుంటుంది. అందుకనే ఈఫిల్ము విషయంగా నాకుతెలిసిన రెండుముక్కలు పాఠకులకు మనవిచేసుకొంటూన్నాను.

రైతుబిడ్డ ఒక ఆహ్లాదమైన చిత్రం. కళాదృష్టితో తయారుచేసినందులకు రామబ్రహ్మంగారు అభినందనీయులు. ప్రస్తుత రాజకీయ క్లిష్ట పరిస్థితులలో దేశక్షేమానికి కారకులైన రైతుల హక్కులు భాద్యత వారిచిక్కుల విషయంగ యింతచేటతెల్లగా ప్రభుత్వమువారికిన్ని నిరంకుశంగా యేలేటి జమీందారులకున్ను రైతు సంఘాల్లో యుండేటువంటి శక్తిని చూపించి ఆంధ్రఫిల్ములలో ఒక నూతన మార్గదర్శకులైనారు. పైగా యీచిత్రం ఆబాలగోపాలంగా ప్రజాసామాన్యమునకు ముఖ్యంగా రైతులకు యింపైనది. రైతుబిడ్డ రిలీజ్ అయిన కొన్ని రోజుల్లోనే పట్నవాసాల్లో అంతమంచి చిత్రం కాదని వదంతి బైలుదేరింది. గ్రామపరిస్థితులు తెలియని పట్నవాసాలవాళ్ళకు యీచిత్రం నచ్చకేదంటే అతిశయోక్తిలేదు. మనవాళ్ళ అభిప్రాయంలో మంచి చిత్రంఅంటే దాంట్లోకొన్ని అవినీతి సూచకమైన సీనులు వుంటేనే మంచి చిత్రమనిభావించుచున్నారు. యిట్లు భావించుట బ్యాడ్‌టేస్ట్‌ను వెలిబుచ్చుచున్నది. న్యూథియేటర్స్‌వారి చండిదాస్‌తో ప్రారంభమై వుత్తర దక్షిణ పశ్చిమతీరాల్లు అన్నిఫిల్ము కంపెనీలలో కూడా ఒకవిధమైన ప్రేమతత్వాన్ని వెలిబుచ్చేటువంటి కథలు తీస్తూవచ్చారు. సాధారణంగా యిటువంటి కథలలో ఏదోఒక అనాధ బాలికను లేక విధవను కథానాయికగా తీసుకొని ఆమెను సంఘం బంధువులు అందరు దూరంచేయగా యెవ్వడో ప్రేమించిన వాడుకాపాడడం, అట్లు కాపాడుటే త్యాగమని, నిజమైన ప్రేమఅంటే అలాగే వుండాలని చాటుతువచ్చారు. ఇంతమించిగా అన్నికథల్లో ప్రపంచంలో తెలుసుకోవలసిన విషయాలు యినేకొవుండగా యీ ప్రేమ యీనపెట్టక ఎక్కువ ప్రధానము యిచ్చారు. రైతుబిడ్డలో సామాన్యజనుల జీవనమును ప్రతిబింబించేటట్లు యిమమంతయు అతిశయోక్తి లేకుండా ప్రదర్శించినారు. అక్కర్లు కడు సమర్థతతో నిర్వహించారు. వేదాంతం రాఘవయ్యగారి భారతనాట్యము అందెలని ముగ్గులుగాచేసి అకాకతీయ, కళింగ పల్నాటి నాటికాలంలో ఆంధ్రభాగ్యం కూచిపూడివారి నటవాకౌశల్యం మనస్సునకు తెచ్చింది. సాహుకార్ల దుండగములు జమీందారుల అవివేకత, రైతుల దుస్థితి యీ అంశములు బహుచక్కగా చిత్రించబడినవి. దొంగలు సాహుకార్లుకోటడిచేసే అపత్రాలన్ని చింపుతూవుంటే చన్నుభాగంలో క్రుంగిపోయి వడ్డికి వడ్డీవేసి అప్పు కట్టేటువంటి ప్రతియొక్క రైతుకు మితిలేని ఆనందం కలిగి యీ నాటి కి భారతదేశంలో రైతుల అప్పులు యీలాగర్ధయు హాయిగావుండ గలుగుతారనే సంగతి స్ఫురించక పోదు. ఒకఫోటోగ్రఫీలోగాని, రికార్డింగ్‌లో కాని, ప్లాట్‌లోగాని, లోటులేక చిత్రం అందరిని ఆకర్షించింది.

చిత్రం స్వభావికంగా వుండనేదానికి రెండు నిదర్శనాలు చెప్తేచాలు. సూర్యకుమారి (సతీ) భోజనానికి కూర్చున్నపుడు అమ్మ మీగడ పెరుగు వేయలేదని ముఖం సాట్టచేసుకొని పోతుంది. అప్పుడు తండ్రియైన నర్సిరెడ్డి పిచ్చిపిల్ల యింత మీగడ పెరుగు పెట్టలేకపోయావా అని పెండ్లాంతట్టు చూచి అంటాడు. సాధారణంగా ప్రతియింట్లో జరిగేవిషయం యిది. బిడ్డలు కన్నప్రతి తలిదండ్రులు మా అమ్మాయి యిలాచేసింది అనుకొంటూ సంతోషిస్తూ చిత్రంచూచి యింటికి పోయారు. యిలాంటివి యింకా చాలా వున్నాయి. నర్సిరెడ్డియొక్క గంభీరము సత్ప్రవర్తన వుత్కృష్టములైన ఆదర్శాలు రాఘవాచారిచే యింపుగా ప్రకటించబడినవి. అప్పు ఇవ్వలేక మాటనిలబెట్టుకోలేక పరాధీనం కెంది వస్తూవుంటాడు వీధిలో సన్యాసి పూర్వపు రక్షపరాక్రమును వారి సాహసవిషయంగా యింపుగా పాడుతుంటాడు. నర్సిరెడ్డి అక్కడి కొస్తూనే ఈ ద్వేఅంతటి దుఃఖంవస్తుంది. ఆరోజ్యా అలా వుండినవాండ్లు యీనాడు యింత దుస్థితిలో వున్నామేఅని కడుపులో పొంగివచ్చే దుఃఖాన్ని ఆణుచుకొని యింటికి పోలేదు. ఈ నటశేఖరుని భావప్రకటన సాటిలేనిది. నర్సిరెడ్డి జమీందారుగారితో అంత్యంలో చెప్పినమాటలు సరిగా అర్థంచేసుకొని జమీందారులు రైతుల హక్కులను గమనించి సహాయం చేసినఎడల దేశానికి క్షేమం చేయగలిగిన వారౌతారు.

శ్రీ ఆచార్యరంగా, వెంకట్రామానాయుడు గార్ల కృషి ఫలించినట్లు అవుతుంది.

శ్రీ గూడవల్లి రామబ్రహ్మంగారికి యిటువంటి శ్రేష్టమైన ఫిల్ము తీసినందుకు ఆంధ్రులందరు కృతజ్ఞులు.

—

ఇస్లామియా కాలేజి తగాదా

విద్యార్థులు సమ్మెకేరు కూడదన్న బెంగాలు ప్రభుత్వపు ఉత్తరువుపై జూలై 22, 24 తేదీల మధ్య ఇస్లామియా మున్సిపల్ కలకత్తా కాలేజీల్లో విద్యార్థులు అంకోళనచేసినారు. అప్పుడు లాఠీ చార్జీకూడా జరిగింది. ఆసంగతిని విచారించడానికై ఏర్పాటుబడిన కమిటీవారి విచారణ ప్రారంభించబడింది.

భూమిశిస్తు విధానం

బెంగాలు ప్రభుత్వంవారు భూమిశిస్తు విధానాన్ని విచారించడానికి స్థానిక సిమన్న ఏర్పాటు చేసినారు. ఆకమిటీవారి రిపోర్టును ప్రభుత్వ నియామిత ప్రత్యేక ఆఫీసరు పరిశీలిస్తున్నారు.

—

అఖిలభారత స్థానిక స్వపరిపాలనా సమావేశము

అన్ని రాష్ట్రములనుండి, సంస్థానములనుండి ఈ సమావేశానికి ప్రతినిధులు వస్తారు. డిసెంబరు నె 27 నుండి 30 వ వరకు పాట్నాలో సమావేశం జరుగుతుంది.

—

నకలుమందులను చూచి మోసపోకుడు.

40 సంవత్సరములుగా ప్రఖ్యాతి జెందిన దివ్యామృతము



అమృతాంజనము



తామరమందు

సకలవిధములైన చర్మ వ్యాధులను రెండేపూతలతో నిర్మూలము చేయును

"శాంతాచికిత్సాశ్రమము" — డాక్టర్ సి.ఎ. కె. చార్య.

పల్సు స్పెషలిస్టు (నాడీ నిపుణులు)

హెడ్డాఫీసు: ఒంగోలు :: బ్రాంచి: నెల్లూరు.

నెల్లూరులో గురువారం మొదలు ఆదివారం వరకు ఉందురు.

కన్సల్టింగు ఫీజు రూ. 1—0—0

టవునులో యింటికివచ్చి పరీక్షించి సలహా యిచ్చుటకు. రూ. 2—0—0



పరీక్షాసమయములు!

ఉదయం 7 గంటలు మొదలు 9-30 వరకు

సాయంత్రం 3 ,, ,, 5 వరకు

తతిమ్మరోజులలో ఒంగోలు లోనుందురు.

సర్వవిధ రోగములకు, రోగులు కోరేటి ఆహారములతో

శ్రీమాన్ చిలకపాటి ఆచార్యులగారి "శాంతాచికిత్స"

ఈ నవీన చికిత్స. దేశకాలస్థితులను, బలా, బలములను గమనించిచేయుదురు.



ప్రపంచఖ్యాతి చెందినవి. తెలివిగలవారు "ఐకిటోన్" గడియారములనే కొనెదరు. 18 క్యారటు రోల్డుగోల్డు కేసు సిల్వర్ రిస్టువాచ్. గ్యారంటీ క్రొత్తరకం రు 7-15-0; టోనియో లేక బడా మును, సుందరము నె 12 క్రోమియం కేసు రు 4-8-0. 5 సం॥ గ్యారంటీ. పోస్టేజి 9 అణాలు. Wellingdon Watch Co, (Z) Matunga, Bom[illegible]bay No 19.



నల్లత్రాచు కాటువేసి విషము క్రక్కినా యింక ఆ విషానికి విరుగుడులేదు.

త్రాచువంటిదే - మానవునకు నిరుత్సాహము కలిగించు నీరసము. త్రాచు విషమునకు విరుగుడులేకున్న లేకపోవచ్చు. గాని మానవుని నీరసమునకు — నిస్సత్తువకు అమృతవరాత్రి విరుగుడువున్నది. అది 'అమృత' సేవనమే. మానవుని ఆవరించు నిస్సత్తువను పారద్రోలి, ఉన్నరక్తమును జీవితోత్సాహము నిచ్చునది "అమృత"

కేసరికుటీరం, మద్రాసు. - ఏజెంట్లు శ్రీరామ జనరల్ స్టోర్సు, బెజవాడ.

5-పేజీ కొరవ-

విద్యార్థి మహాసభ

(5) ప్రతిస్కూలులోను రీడింగు రూములు స్థాపించి జాతీయ, దిన, వారపత్రికలు తెప్పించి యుంచవలయును.

(6) ఉపాధ్యాయులు విద్యార్థులను ట్యూషన్లు చెప్పించుకొనమని బలవంతపరచరాదు.

(7) లైబ్రరీలలో పాతపుస్తకములేగాక క్రొత్త ప్రోగ్రెసివ్ గ్రంథములు తెప్పించాలి. లైబ్రరీ పుస్తకములన్నియు విద్యార్థుల అందుబాటులో ఉండాలి.

(8) జుల్మానాలు రద్దుచేయాలి.

(9) జనవరి 26 తేది స్వాతంత్ర్య దినమును శెలవుదినముగా పరిగణించవలెను.

(10) దెబ్బలు, తిట్లు, బెంచికాయలు మొదలయిన అమానుషమయిన శిక్షలను రద్దుచేయాలి.

(11) అన్ని స్కూళ్లలోను ప్రత్యేకముగా ఆర్లికు పరీక్షా కేంద్రములను ఏర్పరచాలి.

(12) రోజునకు ఒక్కొక్క పరీక్ష చొప్పున పెట్టవలయును.

(13) స్కూళ్లలో, కాలేజీలలో జీతాలు, యూనివర్సిటీ పరీక్ష రుసుములు తగ్గించవలెను.

(14) స్కూళ్లలో స్టేషనరీ తగ్గించవలయును.

(15) అన్ని స్కూళ్ళలో ఫిల్టర్ చేసిన శుద్ధమైన నీళ్లు, మధ్యాహ్నము భోజనము చేయుటకు గదులు, ~కీలుపెడ్డులు, గాలి, వెలుతురు గల శుద్ధమైన క్లాసురూములు, విద్యార్థులకొక మ్యాగజైన్ యీసామాన్య వసతులను ఏర్పరచాలి.

డిటెన్షన్లపద్ధతి పోవాలె:

ఒకతరగతిలో తగినంతకాలము విద్య నభ్యసించియు అంతకాలము ఉపాధ్యాయులు శిక్షణ యిచ్చినపిదప పబ్లిక్ పరీక్షలకు తగడని అతనిని ఆతరగతిలోనే మరియొక సంవత్సరముంచు విధానము బాగులేదనియు విద్యార్థులకు వారితలిదండ్రులకు ఆర్థికముగా చాలనష్టము కలిగించుచున్నదియు యీసభవారు తలంచుచున్నారు. పైగా ఆపరీక్షలకు పోకుండా ఆపబడి సమ్మె పిదపనో మరొక రాజీ విధానము పిదపనో పంపబడిన విద్యార్థులలో చాలమంది కృతార్థులగుటను పట్టి యీడిటెన్షన్ విధానము నిజముగా విద్యార్థుల తెలివితేటలను పరీక్షించుటకు పనికిరాదని తెలుపును, యేవిద్యార్థియైనను తరగతిలో చేరినపిదప అతనిని సంవత్సరము పూర్తియైనంతవరకు డిటెయిన్ చేయగూడదని యీ పద్ధతిని వెంటనే పూర్తిగా తీసివేయవలయునని యూనివర్సిటీ అధికారులను ప్రభుత్వపు అధికారులను యీసభవారు గట్టిగా కోరుచున్నారు.

రాజకీయాలు- విద్యార్థులకర్తవ్యం:

విద్యార్థులు తమ దైనం[illegible] సమస్యలను ఎను[illegible] కొ[illegible]ని పరిష్క[illegible] [illegible]చుకొనుటకు తప్పకుండ రాజకీయములతో సంబంధము పెట్టుకొనవలెనని తప్పక [illegible] ఇందుకు కారణమేమన విద్యార్థులను ప్రీ[illegible] పిప్లి[illegible] చేయు బానిస విద్యావిధానమును అంటిపెట్టుకొనియున్నది.

విద్యార్థులు రాజకీయములలో పాల్గొన కూడదని శాసించు మద్రాసు ఎడ్యుకేషనల్ రూల్సును తీవ్రముగా నిరసించుచు వెంటనే వానిని రద్దుచేయవలసినదిగా యీసభవారు కోరుచున్నారు. మరియు ఆంధ్ర విశ్వవిద్యాలయమువారు ప్రిన్సిపాల్ అనుమతిలేనిదే ఏ క్లబ్బులోను చేరరాదని, ఏ రాజకీయనాయకుని ఉపన్యాసములకు హాజరు [illegible]

కాగూడదని చేసినరూల్సును తక్షణమే రద్దుచేయవలసినదని యీసభవారు నమ్ముచున్నారు.

పౌరసత్వపు హక్కులకై పోట్లాట:

ప్రభుత్వంచే మనదేశయుద్ధంలోకి ప్రవేశపెట్టబడినది మొదలు మనకున్న పౌరసత్వ హక్కులు కత్తిరించబడినవి. తీవ్రనిర్బంధ విధానము మనదేశమంతా విరివిగా చెలరేగుచున్నది. ఎంతో మంది విద్యార్థులు దీనికి గురియైనారు. బెంగాలులో వందల కొలది విద్యార్థులు కారాగృహమునందున్నారు. మన రాష్ట్రంలోగూడ ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శిగారగు పి. యస్. శర్మగారిని, కాకినాడ విద్యార్థి వై. నరశింహారావుగారిని అరెస్టుచేసినారు. దీనిని తీవ్రముగా ఖండించుచు, నిర్బంధ విధానాన్ని సాఫల్యంగా ఎదుర్కొనుటకు బెంగాలు సోదర సోదరీమణుల మార్గమున మన హక్కులు కాపాడుకొంటూ, స్వాతంత్ర పోరాటమునకు చేయూత యీయవలసినదిగా యీ సభ మనజిల్లా విద్యార్థులను కోరుచున్నది,

ఉపాధ్యాయులు- విద్యార్థులు:

విద్యార్థి సంఘములు కేవలము ఉపాధ్యాయులపై కత్తికట్టుటకని కొందరు ఉపాధ్యాయులు దురభిప్రాయపడి, సంఘములో పనిచేయు విద్యార్థులను బెదరించుట, శిక్షించుట మొదలగు పనులు చేయుచున్నారు. ఇటువంటి విద్యావిధానము వలన విద్యార్థులెంత కష్టపడుచున్నారో, ఉపాధ్యాయులు కూడ అంతే కష్టపడుచున్నారు. కాబట్టి వారిరెండుసంఘములుకలిసి బానిస విద్యావిధానమును తొలగించుటకు పోరాడవలయునని యీసభ విద్యార్థులను ప్రార్థించుచున్నారు.

సంస్కృతంపై ఆంక్ష పోవాలె:

సంస్కృతంచదువు విద్యార్థులు పబ్లిక సర్వీసు కమీషన్ పరీక్షకు అనర్హులనిచేసిన ప్రకటనపై తీవ్రనిరసనను వెలిబుచ్చుతూ, ఆప్రకటనను వెంటనే రద్దుచేయవలసినదిగా ఈసభవారు ప్రభుత్వమువారిని గట్టిగా కోరుచున్నారు.

సైనిక శిక్షణ అత్యవసరం:

ప్రస్తుత పరిస్థితులలో సైనికశిక్షణ విద్యలో ఒకభాగము. అదిలేనిదో ఆధునికవిద్యావిధానము పూర్తికాదు. అందుచే 18 సం॥లకు మించిన విద్యార్థులకందరకు సైనికశిక్షణను వ్యవహారికములకు నర్సుల ట్రైనింగు నేర్పుట ప్రభుత్వపు విధియని అట్టి శిక్షను వెంటనే ప్రవేశపెట్టుటకు వెంటనే ప్రభుత్వముపై ఒత్తిడి చేవలయునని యూనివర్సిటీ వారిని యీసభవారు కోరుచున్నారు.

యుద్ధంవల్ల విద్యార్థులకు గలిగిన బాధలు:

యుద్ధంవల[illegible] విద్యార్థులు ఇక్కట్టులకు లోనగుచున్నారని [illegible] సభవారు నమ్ముచున్నారు. యుద్ధంవలన పుస్త[illegible] ఎక్సేంజి సామానులు, సైన్సు పరికరములు ఎక్కు[illegible] నిరదపని. ముఖ్యంగా మనో, వాక్, సమావేశ[illegible] ములు నిర్బంధింపబడినవి. ఇదివరమండిన Acade[illegible]mic స్వాతంత్ర్యముకూడ పోయినది. అందుచే మనకు స్వాతంత్ర్యమిస్తే నే తప్ప యీకష్టములు పోవని యీసభవారు గుర్తించి స్వాతంత్ర్యపోరాటంలో విద్యార్థులు చేరాలని హెచ్చరించుచున్నారు.

అవిద్యానిర్మూలనం గావాలె:

బానిసత్వంలో ఉన్న మనదేశంలో కోట్లకొలది జనసామాన్యము పూర్తిగా అజ్ఞానంలో విద్యావిహీనతలో మునిగియున్నారు. కాని, వారిని విద్యావంతులుగా చేయుటకు శమకుండు ఉత్సాహమువల్ల, విద్యవల్ల విద్యార్థులు తగిన వారిని గుర్తించి, తక్షణమే అవిద్యా నిర్మూలనా ప్రచారాన్ని వారు ప్రారంభించవలయునని దాన్ని రైనందిన కార్యక్రమంలో ఒక భాగంగా చేసుకొనవలయునని యీసభవారు నిశ్చయించినారు.

మిషనుహైస్కూలు గొడవ:

1940 సం॥ సి. ఏ. యం. హైస్కూలులో జరిగిన పరీక్షలలో 38_39 సంవత్సరపు నిబంధనలప్రకారము విద్యార్థుల పరీక్షా ఫలితములను చూడక 39_40 నిబంధనల ప్రకారముచూచి 125 మందిని Fail చేయుటమే కాకుండా ఒకమార్కు తగ్గిన 8 మందిని, మొత్తముమీద రెండుమార్కులు తగ్గిన 8 మందినికూడ పరీక్షకు పంపించక పైగా తల్లిదండ్రుల సంఘమువారు పంపుకొన్న అర్జీలకు డెప్యుటేషనులను లెక్కచేయక ఉపాధ్యాయుల సలహాను మూలకేసి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అన్యాయముచేసిన హెడ్‌మాస్టరు వారి ప్రిన్సిపాలువారిచర్యను యీసభవారుఖండించుచూ తక్షణమే యీఅన్యాయమును తొలగించవలయునని సదరుఅధికారులను కోరుచున్నారు.

అంత ఆహ్వాన సంఘాధ్యక్షుడగు శ్రీయుత పి. వీరరాఘవస్వామిగారు, విద్యార్థి సంఘాల ఆవశ్యకత, వాటి ఆశయములు, ప్రస్తుతము విద్యార్థులకుండే కష్టాలు, వాటిని పోగొట్టుకొను మార్గము వారిహక్కులు ఏవిధముగా అణచబడినదియు, వాటిని కాపాడుకొను విషయమును గురించి ఒకఅర్థగంట మాటలాడిరి.

తర్వాత వక్తృత్వపోటీలో గెల్చిన మల్లిఖార్జునరావు, వీరరాఘవస్వామిగార్లకు పుస్తకములు బహుమతిగా యొసగబడినవి.

పిమ్మట "ఏమేం చదువవలె, ఎట్లాచదువవలె" అనే విషయాన్ని గురించి శ్రీమండి జగన్నాథంగారు ఉపన్యసించినారు.

అంతటసభ సమాప్తమయినది.

కాంగ్రెసు సభ్యుల చేర్పు ఆఖరు తేదీ.

అక్టోబరు 31 వ తారీకుపరకు కాంగ్రెసు సభ్యుల చేర్పించవచ్చునని కాంగ్రెసు వర్కింగు కమిటీవారు నిర్ణయించినారు.

కేరళ కాంగ్రెసు తగదా.

కేరళరాష్ట్ర కాంగ్రెసు కమిటీలోని రెండు కక్షులవారికి తీవ్రమైన తగాదా ఏర్పడింది. దాన్ని పరిష్కరించుటకై కాంగ్రెసు వర్కింగుకమిటీ వారు డాక్టరు పట్టాభిగారిని నియమించారు.

బ్రిటిషు బిడ్డల రవానా.

అమెరికాకు పిల్లలను బ్రిటిషు బిడ్డలనుతీసుకువెళ్ళ నిరాకరించుటకు అమెరికా సంయుక్త రాష్ట్రాలు [illegible] అంగీకరించింది.

ఇంతవరకు [illegible] బ్రిటీషుబిడ్డలు

బడిపిల్లలసంఖ్య [illegible] అమెరికాకు పంపబడిన బ్రిటీషు [illegible]

---

50 సం॥లుగా ప్రఖ్యాతిచెందిన

మదనమంజరి మాత్రలు

ధాతుక్షీణత నిలబద్ధకము, స్వప్న స్ఖలితము, వీటికి ఉత్కృష్టమైన గుణమును ఇచ్చును. ఇవి రక్తమును,వీర్యమును,అధికపరచి దేహమునకు క్రొత్త ఉత్సాహంకలిగించును. వెల డబ్బీ రు1

రమణ విలాసిని

కామశక్తిని వృద్ధిపరచి, శీఘ్ర పతనమును నిలిపి ఎల్లరుకును సంభోగములో తృప్తి నొందించును. వెల డబ్బీ రూ 1.

మదనమంజరి ఫార్మసీ,

( ) 184 చైనా బజారురోడ్డు, మదరాసు.

నెల్లూరు: ఆర్యక ఫార్మసీ, ట్రంకురోడ్డు.

ఉచితము.

మీరు గనోరియా (సెగ లేక పచ్చ కాక) అను వ్యాధి నుండి బాగుపడవలెను. మాచే వ్రాయబడిన:

"సె గ రో గ ము"

అను పుస్తకమును చదువుడు. మీరు కార్డు వ్రాసిన తక్షణమే మందిరమునకు పుస్తకము ఉచితముగా పంపెదము.

గనోలిన్ లేబరేటరీ,

నెల్లూరు.

అత్యద్భుత శక్తిగల స్పెషల్ యంత్రము.

(1) వశీకరణ యంత్రము:- నీవు కోరిన ఎవరుగాని, స్నేహితుడుగాని, విరోధిగాని, పురుషుడుగాని, లేక స్త్రీగాని, ఎంత కఠినులైనను, గర్వము కలవారైనను వశులగుదురు. వెండితాయత్తు రు 3_8_0; బంగారు తాయెత్తు 7-8-0, రాగితాయెత్తు 1-8-0.

(2) లక్ష్మీయంత్రము:- దుష్టగ్రహపీడన తొలగించినిరుద్యోగులకు ఉద్యోగము, ఉద్యోగులకు ప్రమోషను కల్గించును. వ్యాపార లాభము, పరీక్షలు, కోర్టువ్యవహారము, లాటరీ మొదలగువానిలో విజయంకలిగించి అదృష్టవంతులుగ చేయును. రాగితాయెత్తు 1-8-0 వెండితాయెత్తు 2-8-0, బంగారుతాయెత్తు 7-8-0.

ఇతర మోసపు ప్రకటనలకు మోసపోకుడు.

హితైషి కార్యాలయం,

నెం 100 హాటీబ్రూర్, ఏకాంగిర్ సారాయి


(పోస్టు పాట్నా)

కుష్టు బొల్లి: వగైరా

కుష్టు, బొల్లి, పేహామచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: కేటలాగు ఉచితం

బి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) ప్రొప్రయిటరు

జి. వి. రెడ్డి, గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.



ఒకసారి "వెల్‌కమ్" బీడీ త్రాగిచూచిన దానియువాసన, శ్రేష్ఠత మీకు తెలియగలదు.

అఖిలదేశ సమాఖ్య

నెహ్రూజీ వ్యాఖ్య.

కాంగ్రెసులో ఆగస్టు 15 తారీఖు సాయంకాలం పండిత జవహర్లాలు నెహ్రూగారు బహిరంగసభలో ఉపన్యసిస్తూ, ఈవిధంగా చెప్పినారు:

సమాఖ్య:

ప్రపంచంలోని దేశాలన్నీ కలసి ఒక సమాఖ్యగా ఏర్పడవాలె. భారతదేశ స్వాతంత్ర్య విషయం చాలా ప్రధానమైనది. దానితోబాటుగా దేశాలన్నీ కలసి ఒక సమాఖ్య క్రిందికి రావడం అవసరమని నాతలంపు. బ్రిటిషు సామ్రాజ్యదేశాల సమాఖ్య నాకిష్టంలేదు. బ్రిటిషు సామ్రాజ్యమే పోవాలని అంటాను. కాని బ్రిటిషు ప్రజలతో స్నేహయుత సంబంధ బాంధవ్యాలతో ప్రవర్తించవచ్చును. ఇండియా [illegible] అవస్థ బ్రిటిషు ప్రజల [illegible] కంటికి [illegible] కారణం ఒకటే. బ్రిటిషు పెట్టుబడి విధానం.

ఇండియా-చైనా [illegible]:

నేను చెప్పిన సమాఖ్య [illegible] సాధ్యంగాని పక్షంలో ఇండియాదేశం, ఇరుగుపొరుగువారైన చైనా, తదితర దేశాలతో కలసి, సంపూర్ణ స్వాతంత్ర్యం గల్గిన, సరిసమాన ప్రతిపత్తిగల్గిన, సరిసమాన ప్రతిపత్తిగల్గిన భాగస్వాములుగా ఒక రాజకీయ సమాఖ్యను ఏర్పరచుకోవచ్చును.

బ్రిటిషుప్రభుత్వ వైఖరి:

ఇక దేశము వ్యవహారాలు విచారిస్తే, వైస్రాయి ప్రకటనపైన గాంధీగారు, మౌలానాఆజాద్, వర్ధారు పటేలు తమ అభిప్రాయాలు వెలిబుచ్చినారు. పరిస్థితి బాగా విషమించియున్నది. ఫలితంలేని సంప్రతింపులు బ్రిటిషుప్రభుత్వ ప్రతినిధులతో జరిపినందువల్ల ఏంప్రయోజనం? దేశంలో చాలామంది దేశభక్తులు ఈవరకే నిర్బంధింపబడియున్నారు. వలంటీరు సంస్థలకు కూడ ప్రభుత్వం నిషేధించిరి. ఆదివారంనాడు వర్కింగు కమిటీ సమావేశమై అసంగతి ఆలోచిస్తుంది. వాళ్లట్లా చలితే అట్లా చెయ్యడానికి మనం సంసిద్ధులమై యుండవలె.

మనకర్తవ్యం.

సభలు, ఊరేగింపులు, ఉత్సవాలు, జరిపే సమయంకాదిది. 'విప్లవం వర్ధిల్లుగాక' అని కేకవేసి రచ్చచేసే సమయంగాదిది. పని ఘట్టిపని, 24 గంటలుపని చేయవలసిన సమయమిది.

ప్రపంచస్థితి.

పోట్లాటలు, విప్లవాలు ప్రపంచంలో చెలరేగిపోయే సమయంలో, ఇండియా ప్రజలు వాటిలో ఎట్టిక్షోభ్యం లేకుండా వుండలేరు.

స్థైర్యంగా ఉండి, చక్కగా సంరక్షణ చేసుకుంటే ఏదేశమైనా భద్రంగా నిలబడగలదు.

ఫ్రాన్సుపతనవృత్తాంతం నాహృదయానికి ఎంతో ఆవేదనను కల్గించింది. గొప్పనాగరికత గల్గినదేశం గదా ఫ్రాన్సు! అట్లాగే ఇంగ్లండుకూడ ఓడిపోయినా, నాకు ఆవేదన కల్గుతుంది. అది కూడ గొప్ప నాగరికత పొందిన దేశమేకదా!

'హాల్వెలు' చిహ్నం

ఇండియా ప్రభుత్వం యొక్క నోటిఫికేషను ప్రకారం హాలువెలు స్మారకచిహ్నం కలకత్తాలోని డల్హౌసీ స్క్వేయరులో ప్రతిష్టాపనచేయబడినది. ఆనోటిఫికేషన్ను, ఇండియా ప్రభుత్వం వారు ఉపసంహరించుకొనిరని తెలియుచున్నది.

నెల్లూరు యానాది హాస్టలు

జూలై మాసము జమలు

విరాళములు:

వుడ్‌హౌస్ దొరసాని	10.0.0
అల్లూరు కోఆపరేటివ్ సంఘము	10.0.0
రంగనాయకులపేట యానాదికాలనీ	8.11.0
బాలకృష్ణారెడ్డి యానాది సంఘం	5.7.0
,, ,,	25.0.0
ఏనుగ రాఘవరెడ్డి	10.0.0
పై. సంజీవయ్య	2.0.0
యం. ఆదిశేషారెడ్డి	10.0.0
బి. రామస్వామయ్య 1-కట్ల బియ్యం రు. 5/- రొఖం	18.0.0
పి. వి. కృష్ణయ్య	5.0.0
బెజవాడ [illegible]రెడ్డి	15.0.0
ఎ. వి. [illegible], ఢిల్లీ.	25.0.0
అధ్యాపకులు	48.8.0
	192.10.0

*

జూలై - మాసము ఖర్చులు

భవన నిర్మాణము		73.4.0
భోజనం		49.1.9
వంటమనిషి జీతం		4.0.0
వంట పాత్రలు		2.9.9
బాలుర పుస్తకములు		10.0.0
దీపములు		2.4.6
ప్రయాణం బాలురను గ్రామములనుంచి పిలుచుకొని వచ్చుటతో సహా		10.0.0
బాలుర జీతములు		10.0.0
చాకలి		1.0.0
స్టేషనరీ పోస్టే		0.4.0
హాస్టలు-ప్రారంభోత్సవం		5.7.0
అధ్యాపకులు-వాపసు		9.0.0
ఇతర [illegible]		0.8.0
వసూలు	192.10.0	172.12.3
నిల్వ		19.13.9

మన్నేపల్లి హనుమంతరావు,
మేనేజరు.

నాయుడుపేట


హోటలుకువచ్చి కాఫీకి కూర్చున్నారంటే బండి స్టార్టుచేయించి కాఫీహోటలువారికి దమ్మిడీ దొరకకుండా చేయడమే యీపోలీసు వర్సయ్య వ్యక్తిత్వం. హోటలువాకిటి దమ్మగా వున్నదని పేరువ్రాసుక పోయినాడట. యీ భావేశకి కారణం అయ్యరుకు రావలసింది దండనమేనా? యిది విచారించండి.

—యాగంటి రామలింగం.

కడప కాం॥ అధ్యక్షుడు.

అధ్యక్షులు ఆదినారాయణరెడ్డిగారు 9 తేది నుండీ రాయచోటి తాలూకాలో సంచరించి సభ్యులను చేర్పిస్తున్నారు. ఔను! పనిచేసే యీలాంటి యువకులనే అంగ్రసమాశ కావాలన్నది.

—ఒక విలేకరి.



ట్రేడ్‌మార్కు

కాకర్ల కామాక్షయ్యగారి

పక్షవాత నివారణీ డిపో.




రిజిష్టరు 2480

మా భువనేశ్వరి గుళికలు పక్షవాతం, గుర్రవాతం, నరము, తిమ్మెర్లు పట్టు, కోట్లకొలది జనులకు ఆపత్కాలములో ప్రాణదానమొసగి ప్రపంచ మంతటను ప్రసిద్ధి చెందినవి. కాకర్ల కామాక్షయ్యగారి ఫోటోమార్కుగల ఔషధములు మాత్రమే వుపయోగించుడు.

8 రోజులకు భువనేశ్వరి గుళికలు, తైలం, కంటిమందు రు 6—0—0

కాకర్ల వెంకటప్పయ్య, నేటివ్‌డాక్టరు, పక్షవాత స్పెషలిస్టు,
కాకర్లవారివీధి, కాళమ్మగుడి ప్రక్కన, నెల్లూరు.



ఆంధ్రవేదములు

ఋగ్వేదము.

శ్రీ బంకుపల్లె మల్లయ్య శాస్త్రిగారు అనువాదించినవి.

అచ్చుపడినది ప్రతి 1-కి 2-8-0.

దొరకు స్థలము— అఖిల భారత వర్ణాశ్రమ సంఘంవద్ద.

గ్రంథనిర్వాహకులు.

నెల్లూరు.

★ సంస్కృతంపై ఆంక్ష. ★

ప్రభుత్వపు విపరీత చర్య

కె. వి. నరసింహారావు,
కార్యదర్శి, సంస్కృతవిద్యార్థి సంఘము,
వెంకటగిరి రాజావారి కాలేజి

మన నాగరికత, కళలు, జాతీయత, మతధర్మములు, వేదాంతములు, జ్యోతిషము, వైద్యము మొదలగు సర్వవిద్యలు అన్నియును సంస్కృతభాషలో విశదముగ వ్రాసియున్న సంగతి అందరికిని తెలిసిన విషయమే. మనము ఆభాష చదివినయెడల, మనము లాభము పొందుటయేగాక మన దేశభాషలు వృద్ధిపొందింపచూ దానిమూలమున దేశోద్ధరణమునకు కారణములగుచున్నాను.

అట్టి సంస్కృత భాషకు ఇటీవల ఒక గొప్ప ఉపద్రవము జరుగుచున్నందువలన మనము చాల చింతింపవలసియున్నది. అది ఏమి అనగా, రెండు, మూడు నెలల క్రింద పబ్లిక్ సర్వీసుకమీషన్ వారు ఒక నోటిఫికేషన్ చేసియున్నారు. దానిభావమేమనగా, ఆంగ్ల కళాశాలలలో సంస్కృతము రెండవభాషగా తీసుకొనినవారు ఆంగ్ల కళాశాలలలో పైకమీషన్ వారు పెట్టు పరీక్షలకుగాడా నుటకు అనర్హులు అని చెప్పుటయే. అయితే వారు వేరుగా సంస్కృతము రెండవభాషగా ఉన్నవారు పనికిరారు అని చెప్పలేదుకాని, ఈ ఈ భాషలు కలవారు మాత్రము S. S. L. C లో 40% పైన పొందవలయుననియు, ఆయాభాషలు అన్నియును, నిర్ణయించియున్నారు. దానిలో సంస్కృతమును గురించి చెప్పలేదు. మరియొకచోట ఆంగ్లో ఇండియన్లు, ముస్లిములు, పార్సీలకు మాత్రము పైరూల్సు వర్తించదు. సరసు భాషలు రెండవభాష కలవారికి ఆయాభాషలలో తప్పకపరీక్ష యుండును అన్నివాసియున్నారు. గాని అవాక్యము సంస్కృతభాష రెండవభాషగా కలవారికివ్వలేదు. అందువలన వారివారిజిల్లా భాషలు second language కింద 41% మార్కులు S. S. L. C. పరీక్షలో పొందవలయును. అట్లయున్నయెడల, సంస్కృతభాష రెండవభాషగా యుండి ఎన్నిమార్కులు వచ్చినను, పరీక్షకు appear అగుటకు అనర్హులగుచున్నారు. ఊరకి నోటిఫికేషన్ చేకాక కొందరు విద్యార్థులు రెండవ భాష సంస్కృతంగా ఉన్నవారు సర్వీసుకమీషను పరీక్షకు apply చేసుకుంటే నోటిఫికేషన్ అనుసరించిగా సంస్కృతం రెండవభాషగా యున్నందున వారికి అర్హతపై commission ఇవ్వలేదు.

బహుశః commission వారి ఉద్దేశ్యము, ఏమిగా యుండుననిన ఊహించగా, సంస్కృతము Second language కలిగినవారికి వారివారిజిల్లా భాషలు వ్రాయుటకు, చదువుటకు, మాటలాడుటకు రానందుననియు, అట్టివారికి సూపరింటెండెంటు పని మొదలగునవి ఇచ్చినందువలన వారు అనేకులు చేయజాలరు అనియుండవచ్చును. మరియు సంస్కృతభాష వాడుకభాష కాదు. అందువలన ఆభాషలలో రాజకీయములు ఏజిల్లాలోను జరుగవని ఉద్దేశ్యముంచవచ్చును. కాని నిజములో సంస్కృతభాష రెండవభాషగా కలవారు స్త్రీలును, పురుషులును, బ్రాహ్మణులును, బ్రాహ్మణేతరులును, మనదేశమంతటను, అన్ని జిల్లాలలోను ఉన్నారు. వారికి అందరికిని వారివారి జిల్లా భాషలు చక్కగా చదువుటకు, వ్రాయుటకు, మాట్లాడుటకు వచ్చుటయేగాక, సంస్కృతము అనుమాటను పట్టిమాత్రే సంస్కరణము చేయు భాష అయినందున వారిజిల్లా భాషను మాట్లాడుటలో వ్రాయుటలో సంస్కరింపబడి వ్రాస్తియుందురు. అందువలన సంస్కృతభాష రెండవ భాష కలిగిన ప్రతి విద్యార్థియును, వారివారి జిల్లాభాషలలో కావలసిన కారణమేమనగా వారు చిన్నప్పటినుంచియు, వారి మాతృభాషయును, జిల్లాభాషను మాట్లాడుచును, వ్రాయుచుండును ఉన్నతపాఠశాలలో కాని సంస్కృతం చదువుటకు మొదలిడరు. మరియును, ఇటీవల ఇంగ్లీషు రెండవ భాష తప్పకమిగిన సబ్జక్టులు అన్నియును మాతృభాషలోనే బోధించుచున్నందున, నిస్సందేహముగా సంస్కృతభాష కలిగినంతే మాత్రమువనే పబ్లికుసర్వీసుకు అనర్హులని చెప్పుట అసంభావ్యము. దేశభాషలను రెండవభాషను కలిగి ఉత్తీర్ణులైరను పై పరీక్షకుంను కృతార్థులై దేశభాషా ప్రచారము చేయుదురు.

ఇటువంటి నోటిఫికేషన్ చేసినందున మొదటి నష్టమేమనగా, ఆసేతు హిమాచలము వరకు మన దేశమంతటను ఉన్న అనేక సంఖ్యాకులైన విద్యార్థులు సంస్కృతం రెండవభాషగా కలవారు ఇప్పటివారు సర్వీసుకమిషనులోకి ప్రవేశించుటకు వీలులేకపోవుట మరియు దీనికన్న గొప్ప ఉపద్రవమేమనగా, ఈ భయోత్పాతమువలన ఇక సంస్కృత భాష చదువుటకు విద్యార్థులు భయము చెందుదురు. అందువలన ఈభాష ఇంకను, చాల నశించును. ఆ కారణమువలన మన నాగరికత సర్వకళలు, జాతీయమైన సర్వ విషయములు, కోల్పోవుటయేకాక క్రమేణ మన జిల్లాభాషలకు కూడ మంచిజ్ఞానము కలుగదు. దానివలన దేశోపద్రవమునకు కారణము కాగలదు.

సంస్కృత భాషలో వ్రాసిన గ్రంథముల వలననేగదా, జర్మన్ మొదలగు పాశ్చాత్యులు గొప్ప జ్ఞానమును బడయగలిగినది. ఈభాష మిగతభాషలను వృద్ధిపొందించును. కాన ఈభాషను రెండవ భాష కలిగినవారిని పబ్లిక్ సర్వీస్ కమీషనుకి అనర్హుల చేయుట న్యాయమా? ఈభాషవలన దేశోద్ధరణము తప్పక కలుగునను మాట నిస్సందేహము


కథ

రాజ్యం కాపరం

[కృష్ణ కేశవ గోవింద]

ఏదే తొందరం అనిఅన్న. పాపం! మరమాటాళ్ళి ఏమనుకుందోఏమొ. ఎల్లాగలేదేం 12 గంట లయ్యేసరికి వంటచేసి బ్రహ్మప్రయత్నంమీద నా వంటయ్యే సరికి, రాజ్యం నిద్రపోతూన్నది మెదట్లోచూసి కొంగనిద్రనుకున్న. పాపం! నాంచిర్యే. రాజ్యాన్ని లేపేసరికి నాతాను లేగింది. లేస్తున్న, లేస్తున్నానంటూనే నిద్రపోతుంది. ఎల్లాగలేతేనేంలేచిఅన్నంపెట్టి, అంటూ లేవంకలెత్తుంది. పప్పులో ఉప్పెక్కువైందనీ, అగరమాలి ఇల్లుమాడిపోయినట్లు చేసేరేం పులుసు కోసు మండిపోతున్నది, కారం, దబ్బావిందా ఉన్నా? నా ఏమిటి ఇష్టంవచ్చినట్లు పోసేరు అని అంటం మొదలెట్టింది. క్రొత్తగా నియామకంచేసారు. శాస్త్రాలకి వుద్యోగం కాదాఏంటి? అనుభవం లేదాయిరి. ఒకటే రెంటాచెడతేగాని వైద్యుడుగాడు. పోనీలే ఈ మాటుకోలేగా, ఎల్లాగో కళ్ళుమూసుకో అనిఅన్న. పాపం! అల్లాగే ఊరుకుంది. నాలుగోరోజు రాజ్యమే వచ్చిందింట్లోకి. రాజ్యమొస్తే ఇక రాజుకి తక్కువే ముంది? మళ్ళీమామూలు జీవితంలో దిగబడ్డాం. కాఫీ వ్రాగి కథలవరకు వ్రాసేరిండి అన్నది. ఇదుగో ఇంత వరకు వ్రాసేవని చెప్పి పంపిస్తున్నాను. ఇవ్వాళే అవ్వాను. ఊ! ఇంకా ఆలస్యం చేస్తే ఏం అంటూ ఏమిటో చేసింది. ఏం చేసిందంటే ఏమని చెప్పేది?......

PARALYSIS CURE





డోంగ్రేగారి
బాలామృతము
బలహీనమైన బిడ్డలకు
పుష్టియున్ను బలమున్ను
ఆరోగ్యము నిచ్చును.



పుస్తకాలేగాదు షాపుసామానులు గూడ

మావద్ద అన్నిరకముల స్కూలుపుస్తకములేగాక షాపు సామానులు

బటన్లు, ... పెన్నులు, ... రిబ్బన్లు, గొడుగులు, ... అన్నిరకముల ఆటవస్తువులు, అందమగు బొమ్మలు, కంటద్దములు, అద్దములు, యివి, యివి యనేల షాపు సామానులన్నియు మావద్ద సరసమైన వెలలకు దొరకును. అన్నిరకములు టోకుధరలకే విక్రయించబడును. ఒకమారు మావద్ద కొన్న మా నమ్మకము దీనిని తెలియును.

కృష్ణా అండ్ కో.,
బజారు, నెల్లూరు.

జి. సుబ్బారావు,
ప్రొప్రైటరు.

ఆచార్య రంగాగారిని విడుదల చేయాలె

ఉత్తర విశాఖజిల్లా రైతుసంఘ అత్యవసర సమావేశము.

తే 16-8-40 దీ పార్వతీపురంలో జిల్లా రైతు సంఘ సభ్యులు అత్యవసరముగా సమావేశమై, జాతీయ అంతర్జాతీయ పరిస్థితిగతులు, రైతుల కర్తవ్యము రైతులకైనందిన బాధలు అవసరాలు, మందసా కేసు, ఆచార్య రంగాగారి నిర్బంధము. భావి కార్యక్రమము మొదలగు అనేక ముఖ్యవిషయాలను గూర్చి దీర్ఘ చర్చలు జరిగినపిమ్మట యీదిగువ తీర్మానము గావించిరి.

(1) ప్రస్తుత ప్రపంచ యుద్ధకల్లోలమును ఆసరాచేసుకొని నెలకొల్పిన కష్టజీవులగు కార్మిక కర్షకులను కాపాడుటకై సోవియట్ రష్యా వారవలంబించుచున్న విదేశాంగ రాజనీతి యీ సంఘమువారు అభినందించుచున్నారు.

(2) నేటివరకు జరిగిన మందసారైతుల కార్యక్రమ రిపోర్టు పరిశీలించడమైనది. కేసు హైకోర్టు విచారణకు వెళ్లుటచే, ఈ కేసు కార్యాలయము విశాఖపట్టణము మార్చుటకు నిర్ణయించడమైనది. మందసారైతుల కార్యాలకు అనేక విధాలుగా సహాకారసంపత్తి లొసగిన పెద్దలు ప్రచారకు ఎల్లరకు కృతజ్ఞతా వందనములు. ఈ సందర్భమున ముఖ్యముగా బర్మా ఆంధ్ర కార్మికులను యీ సంఘమువారు ప్రత్యేకముగా అభినందించుచున్నారు. హైకోర్టు సెప్టెంబరు తే 2 దీ సమీపించు చున్నందునను కేసుకొలది రూపాయల వ్యయపరచి అనేక ప్రయాసలతో యీ కేసు నడిపించవలసి యుండుటచేతను యీ మాప్రాంతములోగా రైతుద్యమాభిమాను లెల్లరు విరాళములు పంపప్రార్థన.

3. రైతు బాంధవుడైన ఆచార్య రంగాగారిని వెంటనే విడుదలచేసి నిరుపేద మందసా రైతులపైని కా. మేడ్ రామలింగయ్యగారిపైని కేసులు విరమింపుతోని కా. మేడ్ గౌతులచ్చన్న, కాకరాల కామేశ్వరరావుగార్ల నిర్బంధాలను రద్దుపరచవలసినదని యీసంఘమువారు ప్రభుత్వమును కోరుచున్నారు.

5. జిల్లాయందలి జిరాయితీ జమీందారీ ప్రాంతాలో ఏజన్సీ మున్నగు వివిధ రైతాంగపు ప్రస్తుత బాధలు వ్యవసాయపరిస్థితులు విచారించి తగిన ప్రబోధము కలిగించుటకు ఆంధ్రరాష్ట్ర రైతుసంఘాధ్యక్షులు శ్రీమతి భారతీ రంగాగారి సంచారకార్యక్రమము సాగించుటకు తీర్మానించడమైనది.

6. ఈ [illegible] పోవనుండిన నిర్బంధనివాసములో నున్న కా. [illegible] లచ్చన్నగారు [illegible] రైతుసంఘ సభ్యులుగా [illegible] మైనది.

(1) శ్రీ గుర్ల [illegible] గారు,

(2) శ్రీ [illegible] అప్పలనాయుడుగారు.

నేషనలు హెరాల్డు పై ఆంక్ష

ఆగస్టు 19 వ తారీఖున సంయుక్త రాష్ట్రప్రభుత్వంవారు జవహరులాలు నెహ్రూగారు నడిపించే నేషనలు హెరాల్డు పత్రిక పై ఈక్రింది ఆంక్షను విధించినారు. యుద్ధవార్తల శీర్షికలు, అసంబంధమైన అడ్వర్టయిజ్ మెంటు పోస్టర్లు, అన్నీ ప్రభుత్వ తనిఖీ కార్యదర్శి గారి పరీక్షవల్ల ఆంక్షను పొందిన పిమ్మటనే ప్రచురింపవలెను. ఇండియా రక్షణరూల్సు 41 క్రింద ఈ ఉత్తర్వు వెంటనే అమలులోకి వచ్చింది.

2.వ పేజీ కొరవ.

క్రిష్ణాగారి ఉపన్యాసం

ఇతరదేశాల్లో:

ఈజిప్టు, టర్కీ, రష్యా దేశాల్లోని విద్యార్థి ఉద్యమాలు చైతన్యవంతమైనవి. సోషలిస్టు సమాజ నిర్మాణానికి రష్యావిద్యార్థి ఉద్యమం పాల్గొంటున్నది.

ఇండియాలో:

మొట్టమొదట మనదేశంలో లిటరరీ అండ్ సైంటిఫిక్ సొసైటీ బొంబాయిలో ఏర్పడింది. కొత్తలో ఆంగ్ల విద్యాభ్యాసంచేసి, ఆంగ్లవిద్యలో ఉత్తీర్ణులమని గర్వించి, రమవిద్యను భారతీయ విద్యార్థులు ప్రకటించుకోవాలనేవారు. ఆ ప్రకటనకు అనుగుణ్యమైన విద్యార్థిసంఘాలే ఆ రోజుల్లో వుండేవి.

కాని 1906 నుండి 1909 లోపల మన దేశంలో ముఖ్యంగా బెంగాలు, మహారాష్ట్ర దేశంలో రాజకీయంగా అత్యంతచైతన్యంపొందిన విద్యార్థి ఉద్యమాలు చెలరేగినవి. అవి వందేమాతరం ఉద్యమ రోజులు. అప్పుడు తిలకు మహాశయుడు కూడ ఈ ఉద్యమానికి చాలా తోడ్పడినాడు. గోఖలేగారి అభిప్రాయంలో విద్యార్థులు చదువుమీద శ్రద్ధవహించవలె. తిలకు విద్యార్థులను రాజకీయంగా పాల్గొనమన్నారు. ఆకాలంలో వైస్రాయికి, భారత కార్యదర్శికి జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల్లో నుంచుముండింపేశక్తి అని విద్యార్థుల ఆందోళన వర్ణింపబడియున్నది.

ఆ తర్వాత కాంగ్రెసు రాజకీయాలు ఇతర పార్టీల రాజకీయాలు, విద్యార్థిలోకాన్ని ఆవరించినవి. ఇప్పుడు విద్యార్థుల్లో కాంగ్రెసువాదులు, కమ్యూనిస్టులు, ముస్లింలీగు అనుచరులువున్నారు. కాంగ్రెసు మితవాద రాజకీయాల సిద్ధాంతము దాటునంతవరకు విద్యార్థి ఉద్యమాన్ని ప్రోత్సహిస్తారు. దాటితే, దాన్ని ఖండిస్తారు మన నాయకమ్మన్యులు.

విద్యార్థి సంఘాలు:

విద్యార్థులకు ఆలోచనా స్వాతంత్ర్యంవున్నది లోక వెంబడి నారాయణాయని ఎవ్వరితోనూ విద్యార్థులు పోనక్కరలేదు. ప్రతివిద్యార్థి (హిందూ, ముస్లిం, ఆడ, మగ) సంఘంలో చేరవలె. చేరడానికి అవకాశం వుండవలె. స్త్రీ సభ్యులు, ముస్లింసభ్యుల సంఖ్య ఎక్కువగావాలె. వైజ్ఞానికంగా సంఘం గరపున ప్రజాప్రబోధంజరగాలె. చిన్నచిన్న నాటకాలద్వారా సమాజం యొక్క దుస్థితి, ఆర్థిక వ్యాధులను ఆవశ్యకతను గురించి ప్రచారంచేయవచ్చు. ఆర్థిక వ్యక్తిత్వం వృద్ధి పొందాలె. సమాజంలో మారు సభ్యులకే విద్యయున్ని మరువ కూడదు.

క్రిష్ణాగారి తర్వాత అధ్యక్షులైన గంగాధరరావుగారు ఆంధ్ర విద్యార్థి సంఘపు ఉద్దేశ్యములను విపులంగా వివరిస్తు గంభీరోపన్యాసము గావించినారు.

పిమ్మట మినర్వా ఆర్కెస్ట్రావారు గానము వల్ల సభికులను ఆనందింపజేసినారు. శ్రీ పి.వి. రాఘవస్వామిగారి వందన సమర్పణముతో సభ ముగిసినది.

'కన్నీటి బిందువులు'

ఇనులు గుంటలయ్యె కటికె వస్తులుమాడి
నెమ్మలు వెలవడియె నిమ్మళోరు
మనుగడకెడు కష్టమని తోచె రైతుకు
కాంతితగ్గె మోము కాంతమడగె

చక్కని యారుపట్టికొన
శైశవసస్యచయంబు నేరమల్
నిక్కపు పీఠవస్త్రమని
నిశ్చయమారయ జాలకట్టు లే
వృక్షములనించునట్టియెడ
ధీనిధికర్షకు మోము ద్రిమ్మపై
చక్కని కాంతులేవలెగ
సంతతమవ్వి గతం చెనిప్పదుర్

ఆశవిఫలముకాగ శోకాగ్ని కీల
హృదయమమారము సెలెదిహోయింపకొచ్చె
లోకమంతయు నతని విలోకనమున
కటిక చీకటి నిండిన కరణికోర!

కనికరమింతలేక మతిక్రోక
వర్షములనిర్గమాల్ ధరా
వనితశిరుల్ వినాశభవభార
విభిన్నమఖుల్ నిరస్తతో
ధనధనికుల్ ప్రమాదభయబందిక
మానసధీరులట్లుగా
నొకరిచి పాపుంకారు భువి
నూయులకూసును పోయివిరాగకా

ఆలిమైనిండి పరిధానమైనలేదు
అనుగులకునియ గంజియునైనలేదు
కానకప్పుకోనుగూడ దారిలేదు
హా! కటా! రైతుబ్రతుకెట్లొ యవనినింతె

పి. వి. రాజరత్నం.

ప్రకటన-

జనరల్ పవర్ ఆఫ్ అటర్నీలు రద్దు.

ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయునది యేమనగా:—

నెల్లూరుజిల్లా కూడూరు పేట తదితర మర్లపల్లె గ్రామకాపురస్తుడు పోనువరపు పెద ఆదినారాయణరెడ్డి అను నేను నా స్వంతఆస్తిని మేనేజిమెంటు చేయుటకుగాను నేను ఇదివరకు యిచ్చియుండిన వాల్లు జనరల్ పవర్ ఆఫ్ అటర్నీలను యీ క్రింద తెలుపబడినటుల ఆయా తేదులలో రద్దుచేయబడి యిప్పుడు నాస్వంత వ్యవహారములను నేనే మేనేజిమెంటు చేసుకొనుచూ యున్నానని తెల్పడమైనది.

(1) మర్లపల్లె గ్రామకాపురస్తుడు పాటూరు వీరరాఘవయ్యగారికి తే 29—10—1932 దిన వ్రాసియిచ్చినది. తే 8-1-1933 దిన రద్దుఅయినది.

(2) నెల్లూరు అడ్వకేటు అల్లారెడ్డి సుబ్బరామిరెడ్డిగారి పేరిట్ల తే 5-1-33 దిన వ్రాసియిచ్చిన జనరల్ పవర్ ఆఫ్ అటర్నీ 28-9-33 తేదిన రద్దు అయినది.

(3) గూడూరు కాపురస్తుడు యర్రంరెడ్డి లక్ష్మీనారాయణరెడ్డిగారి పేరిట్ల 29-9-1933 తేదిన వ్రాసియిచ్చినది తే 28-10-1933 దీన రద్దుఅయినది.

(4) మర్లపల్లె కాపురస్తుడు పాటూరు వీరరాఘవయ్యగారి పేరిట్ల తే 25-10-33 దిన వ్రాసియిచ్చినది. తే 2-8-40 దిన రద్దుఅయినది.

పై వాల్లు పత్రములమీద పై ముస్తరు ఆసాములు వారే స్వంతముగా రద్దువ్రాసి చేవ్రాలు చేసియున్నారు.

నా ఆస్తివిషయమై పై జనరల్ పవర్ ఆఫ్ అటర్నీలు రద్దుఅయిన తారీఖుల నగాయితు వారు చేయు యేలాటి చర్యలు చెల్లతగినవికావు. వారితో నాకు యేలాటి సంబంధమున్నూ లేదు.

యస్. పెద ఆదినారాయణ రెడ్డి.

నమ్మకమైన నగల వర్తకులు
గుండాల పేరారెడ్డి
చిన్నబజారు - నెల్లూరు.
నమ్మకమగు బంగారు వెండి నగల వర్తకులు.
మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడియున్నవి. లేనివి ఆర్డరుయిస్తే వెంటనేచేసి యివ్వబడును

రాజాశాండోగారి అపూర్వమైన అద్భుతసృష్టి
చూడామణి
చూపరులకు తన్మయత్వంపొందించే తెలుగు సామాజిక[illegible]త్రం
వివరములకు: శ్రీ జానకీ పిక్చర్సు,
19, కేతెడ్రల్ రోడ్డు, [illegible]

ఆంధ్రదేశ మందలి **12** కేంద్రాలలో

సెప్టెంబరు 27 తేదీవిడుదల



ఇందిరాదేవి

మిలాఖాలు

డైరెక్షన్ : జి.రామబ్రహ్మం

శ్రీకాంచనమాల, రాజ్యం, బాలసరస్వతి, ఉమామహేశ్వరరావు, రాజేశ్వరరావు నటించిన అపూర్వ చిత్రం.



మద్రాసు
సికింద్రాబాద్
గుంటూరు
బందరు
రాజమండ్రి
విజయనగరం
బెంగుళూరు
తెనాలి
బెజవాడ
ఏలూరు
కాకినాడ
విశాఖపట్టణం

...ributors:
...wati Talkies Ltd.,
BEZWADA.

Branch-
GANDHINAGAR,
BANGLORE.

...her, and Editor N. V. Ramanayudu, Zamin Ryot Power Press, 168 Dandavari St. Nellore.